
# తానా పత్రిక

## Telugu Association of North America


❖ Volume - 30
❖ Issue - 2
❖ December 2022

We congratulate

TANA

on it's

Successful completion of

22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

Chowdary 'Charlie' Yalamanchili, President

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

Volume-30 Issue-2
December 2022

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: మెర్రీ క్రిస్మస్
ఫోటో: శ్రీ అట్లూరి




తానా ఫౌండేషన్ ఆదరణకు
అరుదైన గౌరవం
14

న్యూ ఇంగ్లండ్‌లో తానావారి అమెరికా
లైబ్రరీలలో తెలుగు పుస్తకాలు
24



తానా చైతన్య స్రవంతి
కార్యక్రమాలు
16-





నివాళి
కైకాల సత్యనారాయణ
32



తానా ఫౌండేషన్ ఆదరణ ద్వారా
అందించే ప్రతి రూపాయి సద్వినియోగం
22

వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
ప్రేమించు పెళ్లాడు-3
36




## ఇంకా...


| | |
|---|---|
| Editorial | ... 05 |
| TANA President's Message | ... 06 |
| TANA Executive Committee | ... 08 |
| TANA Regional Coordinators | ... 09 |
| TANA Board of Directors | ... 10 |
| TANA Foundation | ... 11 |
| TANA Foundation Donation Form | ... 12 |
| తానా చైతన్యస్రవంతి కార్యక్రమాలు | |
| సిద్ధిపేట | ... 16 |
| ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం | ... 18 |
| మూటూరుపేట | ... 20 |
| డాలస్‌లో తానా ఫుడ్ డ్రైవ్ | ... 26 |
| TANA Mid-Atlantic 2022 Food Drive | ... 28 |
| TANA Made Dinner Arrangements to Air India Passengers | ... 30 |
| కథ - ఉన్నట్టుండి | |
| - చంద్ర కన్నెగంటి | ... 44 |
| - ఆఖరి చూపు | |
| - సాయిబ్రహ్మానందం గొర్తి | ... 48 |
| తానా-మంచి పుస్తకం పిల్లల కథల పోటీ ప్రకటన | ... 52 |
| తానా నవలల పోటీ-2023 ప్రకటన | ... 53 |
| కవిత- మా తండా | |
| రమేశ్ కార్తీక్ నాయక్ | ... 54 |
| కథ 2021 ఆవిష్కరణ | ... 56 |
| తెలుగు సినిమాకి కొత్త కళ | |
| - శ్రీ అట్లూరి & జలపతి | ... 58 |





# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు!

సరిగ్గా అయిదేళ్ల క్రితం మొదలైన తానాపత్రిక సంపాదకత్వ బాధ్యతలు ఇన్నేళ్లుగా నేను నిర్వహిస్తానని ఎప్పుడూ ఊహించలేదు. రెండో మూడో సంచికలు తప్ప దాదాపుగా ప్రతీనెలా తీసుకు రావడం ఒక విజయమే! మానేద్దాం, మానేద్దాం అనుకుంటూ అయిదేళ్లు బండి లాగించాను.

నిజానికి ఈ క్రెడిట్ ప్రతీనెలా పత్రికని అందంగా తీర్చిదిద్దిన అక్షర సీతగారికి దక్కుతుంది. అలాగే 'పొలమారిన జ్ఞాపకాలు' ముద్రించడానికి అనుమతిచ్చిన సినిమా దర్శకులు వంశీగారికీ దక్కుతుంది. ఇప్పుడు- ఏవో 'కొన్ని గుర్తుకొస్తున్నాయి' నడుస్తోంది. వంశీగారికి అక్షర ప్రమాణంగా ధన్యవాదాలు.

పత్రిక మొదలు పెట్టిన కొత్తలో సినిమా పాటలు శీర్షికన 'కొసరి పాటల కొసరాజు' దాదాపు మూడు సంవత్సరాలు పైగా నిర్వహించిన విజయ చంద్రహాస్ మద్దుకూరికి దక్కుతుంది. ప్రతీనెలా కాబూలీవాడిలా సతాయించేవాణ్ణి. పని ఒత్తిడి ఎంతో వున్నా నా మీద అభిమానంతో క్రమం తప్పకుండా రాసిన మా చంద్రహాస్‌కి కృతజ్ఞతలు.

క్రమం తప్పకుండా సినిమా కబుర్లు ఠంచనుగా అందిస్తున్న - శ్రీ అట్లూరి, జలపతి - ఇద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

అలాగే మోటర్‌బైక్ మీద యూరోప్ తిరిగాను అని చెప్పినప్పుడు, మీ యాత్రా విశేషాలు రాస్తారా అని RJ శ్రీని అడగ్గానే దాదాపు రెండేళ్లు ఆ శీర్షిక నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. వీరే కాకుండా అడగ్గానే తమ కథలు, వ్యాసాలూ అందించిన ఎంతోమంది రచయితలకి పేరు పేరునా ధన్యవాదాలు.

ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా పత్రికకి వెన్నుదన్నుగా వున్న వాసిరెడ్డి నవీన్‌గారికి కృతజ్ఞతలు చెప్పడం అన్నది చాలా చిన్న మాట.

అలాగే పత్రిక నడపడంలో నాకు సహకరించిన తానా అధ్యక్షులు- శ్రీయుతులు సతీష్ వేమన, జయ్ తాళ్లూరి, అంజయ్య చౌదరీ లావు, జంపాల చౌదరి- వీరందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

ఎప్పుడు ఏం కావల్సినా ఈ పత్రిక నిర్వహణలో వెంటనే సలహాలూ, సహాయం అందించిన రవి పొట్లూరికి ప్రత్యేక ధన్యవాదాలు. ఇంకా శ్రీయుతులు సతీష్ వేమూరి, అశోక్‌బాబు కొల్లా, నిరంజన్ శృంగవరపు, వెంకట్ యార్లగడ్డ- వీరందరికీ ధన్యవాదాలు!

తానాపత్రిక వెబ్ మాస్టర్లు - బిలహణ్ అలపాటి, సుజల్‌కుమార్- ఇంకా ఇతర కార్యవర్గానికీ పేరుపేరునా ధన్యవాదాలు.

ఈ పత్రిక ప్రతీనెలా రావడంలో ఎంతోమంది ఉన్నారు. నేను చేసింది చాలా తక్కువనే నా నమ్మకం. అందువలన ఈ అయిదేళ్ల ప్రయాణంలో నా పాత్ర చాలా తక్కువ; సంపాదకుడి పేరుతో క్రెడిట్ తీసుకోవడం మినహాయించి.

వృత్తిరీత్యా అందరికీ పని ఒత్తిడి ఉన్నా, క్రమం తప్పకుండా పత్రీనెలా తీసుకు రావలన్నదే ధ్యేయంగా పత్రిక రావడం ఒక గొప్ప విజయంగా భావిస్తాను. ఎప్పుడైనా పొరపాట్లూ, తప్పులూ జరిగితే వాటిని నా ఖాతాలో వేసుకుంటాను.

పత్రిక విజయం మాత్రం పైన చెప్పిన అందరిదీ.

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**





**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యవర్గానికీ అందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు!

చూస్తూండగా ఈ సంవత్సరం 2022 చివరికి వచ్చేసాం. కోవిడ్ బారి నుండి బయటపడినా మామూలు జనజీవన స్రవంతి వేగం పుంజుకోలేదు. ఇంకో పక్క రష్యా, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచంలో అన్ని దేశాల మీద వుంది. వచ్చే ఏడాది 2023లో ఈ యుద్ధాలూ, కోవిడ్ వంటి ఎపెడిమిక్‌లు రాకుండా సజావుగా నడుస్తుందని ఆశిద్దాం!

ఈ డిసెంబరు నెలలో తానా చైతన్య స్రవంతి పేరున ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాము. అందరికీ చేయూతనివ్వడానికి ఈ కార్యక్రమాలు రూపకల్పన చేసాము. సమాజసేవే ప్రధానోద్దేశంగా ఈ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి. చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ క్యాంపులూ, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వితరణా, రైతులకి వ్యవసాయ పరికరాల పంపిణీ ఇలా

ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవి కాకుండా పలు నగరాలలో సాంస్కృతిక కార్యక్రమాలకి కూడా శ్రీకారం చుట్టాము.

ప్రతీనెలా జరిగే తానా సాంస్కృతిక సిరులు కార్యక్రమం అందరి అభిమానాల్ని చూరగొంటూ దిగ్విజయంగా నడుస్తోంది. అలాగే తానా నిర్వహించే కార్యక్రమ విశేషాలను పత్రికలో పొందుపరుస్తున్నాము. ఈ కార్యక్రమాల విజయం అందరిదీ. ఎంతోమంది సభ్యులూ, కార్యవర్గమూ అందరూ కలిసి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

కేవలం సహాయ కార్యక్రమాలే కాకుండా అమెరికాలోని పలు నగరాల్లో సాహిత్య కార్యక్రమాలూ, అవధానాలూ, గోష్టులూ మొదలైనవి నిర్వహిస్తున్నాం.

క్రితం ఏడాదితో పోలిస్తే ఈ 2022 కాస్త ఫరవాలేదనిపించింది.

యుద్ధాలూ, అంటువ్యాధులూ ఇలాంటివి లేకుండా వచ్చే ఏడాది సంతోషంగా, సజావుగా అందరికీ నడవాలని ఆశిస్తూ...

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023


**Anjaiah Chowdary Lavu**
*President*


**Niranjan Srungavarapu**
*Executive Vice President*


**Jayasekhar Talluri**
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Secretary*


**Ashok Babu Kolla**
*Treasurer*


**Murali Talluri**
*Joint Secretary*


**Bharath Maddineni**
*Joint Treasurer*


**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*


**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*


**Uma Katiki**
*Women Services Coordinator*


**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*


**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Tagore Mallineni**
*Media Coordinator*


**Srinivas Kukatla**
*Event Coordinator*


**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*


**Suresh Kakarla**
*Team Square Chair*


**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*


**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address: ______________________ Phone: ______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



## Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair

తానా ఆదరణ

# తానా ఫౌండేషన్ ఆదరణకు లభించిన అరుదైన గౌరవం

తానా ఫౌండేషన్ ఆదరణకు లభించిన అరుదైన గౌరవం. ఈరోజు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో దివ్యాంగులకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్న తానా ఫౌండేషన్‌కు మరొక గొప్ప గుర్తింపు లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా తానా ఆదరణ కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలను దాతల సహాయంతో ట్రై సైకిల్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్, మూడు చక్రాల మోటారు వాహనాలను, వీల్ ఛైర్స్‌ను అవసరం అయిన వారికి లాప్‌టాప్‌లను అందిస్తున్న తానా వారి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం TANA FOUNDATIONను బెస్ట్ NGOగా గుర్తింపుతో సన్మానించింది. వేదిక మీద శ్రీ రవి సామినేని మాట్లాడుతూ మాతృదేశం మీద మమకారంతో అమెరికాలో స్థిరపడిన తెలుగువారు అనేక సేవా కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ అధ్యక్షులు యార్లగడ్డ వెంకటరమణ నేతృత్వంలో వికలాంగుల సహాయార్థం అందిస్తున్నామని వివరించారు. తానా సేవలను అభినందిస్తూ తెలంగాణ రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్ తానా ఫౌండేషన్ సేవలను అంజయ్య చౌదరి లావును, వెంకటరమణ యార్లగడ్డను ఇంకా







ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవి సామినేని సేవలను కొనియాడారు. తానా ఫౌండేషన్ ప్రతినిదిగా హాజరైన రవి సామినేనిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. తానా ఫౌండేషన్ సేవలు మారుమూల గ్రామాల్లో ఉన్న దివ్యాంగులకు సైతం మనోధైర్యాన్ని కలిగి కలిగించే విధంగా ఉండాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి దివ్య దేవరాజా అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డైరెక్టర్ ఆఫ్ డిజేబుల్ వెల్ఫేర్ శ్రీమతి శైలజ మరింత మెరుగైన సౌకర్యాలు వికలాంగులకు కల్పించడానికి తానా మరియు ఇతర ఎన్నారైల సహాయం మరింత అవసరమని అభ్యర్థించారు. వారి సేవలను కొనియాడారు.








# సిద్దిపేట



తెలంగాణలోని సిద్దిపేటలో శుక్రవారం నాడు తానా చైతన్య స్రవంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో 5 లక్షల రూపాయలు విలువైన పరికరాలను లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు 15 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్ టాప్‌లు బహుకరించారు. ఆరుగురు వికలాంగులకు మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో తానా తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీలు రవి సామినేని, విశ్వనాధ్ నాయనిపాటి తదితరులు పాల్గొన్నారు. తానా ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను మంత్రి హరీష్‌రావు ఈ సందర్భంగా ప్రశంసించారు.

తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి, చైర్మెన్ యార్లగడ్డ వెంకటరమణలు విద్యార్థినులను అభినందించారు.




(ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మాత్యు
కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ మరి
చెక్కుల పంపిణీ కార్య


తానా చైతన్య స్రవంతి


తానా ఫౌండేషన్
INDIA
తానా ఫౌండేషన్
INDIA


తానా చైతన్య స్రవంతి
ఆదరణ

# ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం




తానా చైతన్య స్రవంతి కార్యక్రమం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో ఈరోజు (నవంబరు 30) నిర్వహించడం జరిగింది. ఈ పాఠశాలలో 6వ తరగతిలో ఈ విద్యా సంవత్సరం ప్రవేశం పొందిన 50 మంది బాలికలకు తానా ఎలెక్ట్ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, ట్రస్టీ విశ్వనాధ్ రగ్గులు అందించారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వర రావు, GCDO శ్రీమతి ఉదయశ్రీ, పాఠశాల SO రమాకుమారి, ఉపాధ్యాయులు, 300 వందల మంది విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.




కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం


TANA
అద్భుత కళా ధామం
2022 –

# మాటూరుపేట





ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ డిసెంబరు నెలలో దాదాపు మిలియన్ డాలర్ల ఖర్చుతో తానా చైతన్య స్రవంతి పేరుతో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి తెలిపారు. తానా ఫౌండేషన్ ట్రస్టీ సామినేని రవి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మాటూరుపేటలో నిర్వహించిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమానికి అంజయ్య చౌదరి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.

జులై మొదటి వారంలో అమెరికాలోని ఫిలడెల్ఫియాలో నిర్వహిస్తున్న తానా మహాసభలకు వీసా ఉన్నవారందరూ తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 36 మంది విద్యార్థులకు సైకిళ్లను, నలుగురు మెరిట్ విద్యార్థులకు లాప్‌టాప్‌లను, మరి కొందరు విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు.
















ఈ కార్యక్రమంలో తానా తదుపరి అధ్యక్షులు నిరంజ శృంగవరపు, కార్యదర్శి వేమూరి సతీష్, తానా పూర్వ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి, ఫౌండేషన్ ట్రస్టీ విశ్వనథ్ నాయనపాటి స్థానిక ప్రముఖులు డా॥ వాసిరెడ్డి రామనాథం, నెల్లూరు రవి, సామినేని నాగేశ్వరరావు, మల్లాది వాసు తదితరులు పాల్గొన్నారు.

మాటూరు, మాటూరుపేట గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో తానా నేతలకు స్వాగతం పలికారు. మాటూరుపేట గ్రామానికి సామినేని రవి అందిస్తున్న సేవలను గ్రామప్రజలు కొనియాడారు. ❀

# తానా చైతన్య స్రవంతి -తానా ఫౌండేషన్ ఆదరణ ద్వారా అందించే ప్రతి రూపాయి సద్వినియోగం



తెలుగు రాష్ట్రాల ప్రజలకు అమెరికాలోని తానా ద్వారా అందించే ఆదరణ కార్యక్రమాలకు గానూ ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తామని తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జై శంకర్, తానా ట్రస్టీ రవి సామినేని పేర్కొన్నారు. స్థానిక గాంధీక్షేత్రంలో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని పాత యడ్లంక గ్రామ బాలికలు 25 మందికి సైకిళ్లు పంపిణీ చేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ ఆదరణ కార్యక్రమం ద్వారా కంటి, కాన్సర్ వైద్యపరీక్షలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, లాప్‌టాప్‌లు, సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం 500 సైకిళ్లు పేద విద్యార్థులకు అందించామన్నారు. ఇప్పటివరకు 13 లక్షల డాలర్లు పేదవర్గాల వారికి సద్వినియోగం చేశామని అంటూ ఎంతో అనుభవం కలిగిన మాజీ ఉపసభాపతి డా॥ మండలి బుద్ధప్రసాద్‌గారితో మాకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని, సాహిత్య కార్యక్రమాల ద్వారా అమెరికాలోని తెలుగువారికి వారు ఎంతో దగ్గరైనారని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో వేలమైళ్ల దూరంలో తాము ఎంత ఉన్నతస్థితిలో ఉన్నా మాతృభూమిని, మాతృదేశాన్ని మరిచిపోకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తానా సేవలు అభినందనీయమని అన్నారు. కృష్ణానది గర్భంలో ఉన్న పాత యడ్లంక గ్రామంలోని విద్యార్థినులు నది దాటుకుని అవనిగడ్డకు మూడు కిలోమీటర్ల దూరం నానా అవస్థలు పడి పాఠశాలకు వస్తున్నారని తెలుపగానే 25 మంది బాలికలకు సైకిళ్లు అందించినందుకు తానా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తానా సాహిత్య వేదికను ఏర్పాటుచేసి కరోనా సమయంలో అంతర్జాలం ద్వారా కొన్ని వందలమందిని కలిపారని అన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి తోడ్పడటమే కాకుండా,







విపత్తుల వేళ భాదితులకు అండగా నిలుస్తున్నారన్నారు. కరోనా సమయంలో వారు చేసిన సేవలు ఆమోఘమని అన్నారు.

ఈ కార్యక్రమంలో తానా కాబోయే అధ్యక్షులు శృంగవరపు నిరంజన్, నైనుపాటి విశ్వనాధ్, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, కిలారు ముద్దుకృష్ణ, చావా లక్ష్మీనారాయణ, అశోక్ కుమార్ భానోతు, వేమూరి శ్యామ్, పాత యడ్లంక గ్రామస్తులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తానా ఫౌండేషన్ సేవలను, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, చైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, పాత యడ్లంక గ్రామస్తులు అభినందించారు.





# న్యూ ఇంగ్లండ్‌లో తానా వారి అమెరికా లైబ్రరీలలో తెలుగు పుస్తకాలు

అమెరికాలో ఆరు రాష్ట్రాల సమ్మేళనం న్యూ ఇంగ్లాండ్ ప్రాంతం. ఆ న్యూ ఇంగ్లండ్‌లో, తానా వారి 'అమెరికా లైబ్రరీలలో తెలుగు పుస్తకాలు' కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంతో కొత్త తరానికి నాంది పలికారు,.

ఈ కార్యక్రమంలో భాగంగా తానా వెస్ట్‌బరో లైబ్రరీకి అనేక పుస్తకాలను అందించింది


ఆంగ్ల తెలుగు నిఘంటువు, వేమన పద్యాలు, చందమామ కథలు, పెద్ద బాలశిక్ష, ఇంకా మరెన్నో పుస్తకాలను పంపిణీ చేశారు. భవిష్యత్తులో న్యూ ఇంగ్లాండ్‌లో తెలుగు పుస్తకాలు అనేక లైబ్రరీలలో అందుబాటులోకి తెస్తారు.


తెలుగు మాతృభాషగా ఉన్న ప్రజలందరూ తెలుగుభాషను కాపాడుకోవడానికి నడుం బిగించాలి. తెలుగు భాషను, మన సంస్కృతిని కాపాడుకోవడం మన బాధ్యత. ఏదో చేసాం అని వొరవడి కాకుండ తన వంతు సహాయంగా పిల్లలకు చిన్నప్పటి నుంచి తెలుగుభాష పట్ల శ్రద్ధ కల్పించాలి.




ఎవరికైనా తెలుగు పుస్తకం కావాలంటే దయ చేసి తానాని సంప్రదించండి.

ఈ కార్యక్రమంలో న్యూ ఇంగ్లాండ్ తానా ప్రతినిధి ప్రదీప్ గడ్డం, గోపి నెక్కలపూడి, కెపి సోంపల్లి, విజయ్ బెజవాడ, శ్రీనివాస్ గొర్లే పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ నరేన్ కొడాలి, తానా అధ్యక్షులు అధ్యక్షుడు అంజయ్య లావు, సేవా కార్యక్రమాల సమన్వయకర్త రాజా కనుకుర్తి, అమెరికా గ్రంధాలయలలో తెలుగు పుస్తకాల కార్యక్రమ సమన్వయకర్తలు అనిల్ ఉప్పలపాటి, భాను మొగలూరిలకు కృతజ్ఞతలు తెలిపారు. ❊




Telugu Association of North America
New England Chapter


(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు
సెల్ : (+91)83281 86500
(+91)76618 40946
JMR
జ్యోతిష్యాలయం
(Astrologer)
విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్,
రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం,
మనశ్శాంతి, లక్ష్మి శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం,
నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.
ఎటువంటి సమస్యలకైన 100 % పరిష్కారం చేయబడును.




# డాలస్‌లో తానా ఫుడ్ డ్రైవ్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన 'తానా డిఎఫ్‌డబ్ల్యు టీమ్' ఆధ్వర్యంలో పేదల సహాయార్థం 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్' మరియు 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్'కు నిర్వహించిన 'తానా డాలస్ ఫుడ్ డ్రైవ్' కార్యక్రమంలో 9000 మందికి ఒక్కరోజుకి సరిపడే వివిధ రకాల పలు ఆహార ధాన్యాలు, క్యాన్డ్ ఫుడ్ మరియు నిత్యవసర సరుకులు అందజేశారు.

మనకు జీవనోపాధి, ఎదుగుదలకు ఎన్నో సదుపాయాలు కల్పించిన అమెరికాకు మనం ఎంతో ఋణపడి వున్నాం అని, ఇక్కడ నివసిస్తున్న పేద వారికి, తిరిగి మనవంతు తోడ్పాటు అందించాలనే సదుద్దేశంతో తానా 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్', 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్' వారికి గత కొన్ని సంవత్సరాలుగా తానా సహాయ సహకారాలను అందిస్తుంది అని తెలియజేశారు.

ప్రవాసంలో వున్న తెలుగువారితో పాటు అమెరికా సమాజంతో మమేకమై ఇక్కడ పేదరికంలో వున్న వారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పడానికి చాలా ఆనందంగా వుందన్నారు.




పేదల సహాయార్థం ఫుడ్ డ్రైవ్ కార్యక్రమానికి గ్రాండ్ స్పాన్సర్స్‌గా డా. ప్రసాద్ నల్లూరి, శేషగిరి గోరంట్ల తమ ఉదారతను చాటుకున్నారు, వీరితో పాటు శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, పరమేష్ దేవినేని, అశోక్ కొల్లా, రవీంద్ర చిత్తూరి, వెంకట్ తొట్టెంపూడి, కృష్ణమోహన్ దాసరి, మధుమతి వైశ్యరాజు, రాజ నల్లూరి, మల్లు వేమన, సతీష్ కోటపాటి, ప్రమోద్ నూతేటి, చినసత్యం వీర్నపు, విజయ్ వల్లూరు, అరవింద జోస్యుల, నాగరాజు నలజుల, లెనిన్ వీరా, వెంకట్ బొమ్మ, అప్పారావు యార్లగడ్డ, లక్ష్మి పాలేటి, రఘురామ్ పర్వతనేని, తదితరులు విరాళాలు అందించారు.

కార్యక్రమంలో తానా కార్యవర్గం, కమిటీ సభ్యులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు.





ఫుడ్ డ్రైవ్ చేపట్టడానికి సహకరించిన 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్', 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్' వారికి, ప్రసార మాధ్యమాలకు, కమిటీ సభ్యులకు,

స్వచ్ఛంద కార్యకర్తలకు, సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు.

తానా సమాజానికి ఉపయోగ పడే మరిన్ని కార్యక్రమాలతో అమెరికాతో పాటు మాతృగడ్డ పై ఉభయ తెలుగు రాష్ట్రాలలో అన్ని సంస్థలతో కలసి పని చేసేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా బృందం సహకారంతో మరెన్నో మంచి కార్యక్రమాలను మీ ముందుకు తీసుకు వస్తామని, అందరు తానా నిర్వహించే కార్య క్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 2023లో ఫిలడెల్ఫియా కన్వెషన్ సెంటర్‌లో, జూలై 7,8,9 తేదీలలో నిర్వహించే 23వ తానా మహాసభల్లో తెలుగువారు అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.






# TANA Mid-Atlantic 2022 Food Drive




The TANA Mid-Atlantic Youth team would like to thank each and every one who donated to the food drive. With your generous contributions from various donors, we have been able to donate 1,480 pounds to Chester County Food Bank, PA

Thanks to TANA leadership for providing us with this opportunity to help serve the community. Also, we would like to thank TANA 23rd Conference Coordinator Ravi Potluri for guiding us to raise the funds at the TANA Leadership meeting on November 5th, 2022.

Mid-Atlantic Regional Coordinator Sunil Koganti thanked the youth volunteers Vyom Krothapalli and Manvitha Yaganti for leading the effort and coordinating the food donation drive. Wish you all a Happy Holiday season with your near and dear ones!




FOOD
DRIVE


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
Chester County FoodBank BEYOND HUNGER
Chester County FoodBank
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
KATIE MUTH
Thank You!
KATIE MUTH
Thank You!
KATIE MUTH
ILLINOIS INDIANA WATERMELON
Fresh WATERMELONS
Stella Farms
WATERMELONS
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Made Dinner Arrangements to Air India Passengers

Chicago TANA and community friends made dinner arrangements to around 200 Air India passengers who got struck due to cancelation of flights for last 2 days. As it happened Thanksgiving day, the Hotels couldn't serve the food to them. Called by Ravi Samineni, TANA leaders Hema Kanuru, Hanu Cherukuri (RVP), Ravi Kakara, Kundan Sai, Krishnamohan, Chiranjeevi, Sandeep rushed to the Airport Hotel with food to serve the passengers with the spirit of Anna Canteens. All passengers appreciated TANA efforts.






WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

- యు. వినాయకరావు

నివాళి...



## నవరస నటనాసార్వభౌముడు

# కైకాల సత్యనారాయణ



విలన్ కమ్ కమెడియన్‌గా డైలాగులు పలికినా... 'యముండా' అంటూ గర్జించినా... తండ్రిగా, తాతగా ప్రేమను కురిపించినా... హీరో, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ ఇలా పాత్ర ఏదైనా... సాంఘికం, పౌరాణికం, జానపదం- జానర్ ఏదైనా... మూడు తరాల ప్రేక్షకులను ముచ్చటగా అలరించిన నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనారాయణ.

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కైకాల డిసెంబర్ 23న మృతి చెందారు.

తానా ఆయనకు నివాళులు అర్పిస్తోంది.

కైకాల సత్యనారాయణ కృష్ణాజిల్లా కౌతరం గ్రామంలో 1935 జూలై 25న జన్మించారు. 1951 హైస్కూల్ చదువు గుడ్లవల్లేరులో, కళాశాల విద్య గుడివాడ కాలేజ్‌లో జరిగింది. 1955లో బి.ఎ. డిగ్రీ పొందారు. ఆయనకు చిన్నతనం నుంచి నాటకాలంటే చెప్పలేనంత అభిమానం. ఒక పక్క కాలేజీలో చదువు కుంటూనే కౌతరం గ్రామంలోని తన స్నేహితులతో కలిసి తొలిసారిగా ప్రేమలీల నాటకాన్ని 1950లో ప్రదర్శించారు. ఈ నాటకంలో మగవాళ్లే ఆడ వేషాలు వేయడం విశేషం. ఇందులో ఆయనది విలన్ వేషం. ఇందులో తన నటనకు ప్రశంసలు రావడంతో ప్రభాకర నాట్యమండలి పేరుతో సొంతంగా నాటక సంస్థను నెలకొల్పి *కులంలేని పిల్ల, పల్లెపడుచు, ఎన్.జి.ఓ గుమస్తా, ఎవరు దొంగ* తదితర నాటకాలు ప్రదర్శించారు. డిగ్రీ పూర్తి కాగానే రాజమండ్రిలో కొంతకాలం కలప వ్యాపారం చేశారు.

### హీరో టు విలన్...

సినిమాల్లో నటించాలనే కోరికతో 1956లో మద్రాసు వెళ్లారు సత్యనారాయణ. వేషాల వేటలో 18 నెలలు గడిచిపోయాక, నిర్మాత డి.ఎల్.నారాయణ సత్యనారాయణకు *సిపాయి కూతురు* చిత్రంలో హీరో వేషం ఇచ్చి, భుజం తట్టారు. జమున ఈ చిత్రంలో హీరోయిన్. రెండో చిత్రం *సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి* (1960). ఆ తర్వాత హీరో వేషాలు ఎవరూ ఇవ్వకపోవడంతో దర్శకుడు విఠలాచార్య సలహాపై *శ్రీ కనకదుర్గ పూజా మహిమ* (1960)లో తొలిసారిగా విలన్ పాత్ర పోషించారు. ఆ చిత్రంలో మెయిన్ విలన్‌గా రాజనాల నటించారు. ఇక అక్కడి నుంచి సినిమాల మీద సినిమాలు... దాదాపు అన్నీ విలన్ వేషాలే. తెలుగు సినిమాకు కొత్త విలన్ దొరికాడు. 'జై విఠలాచార్య' అంటూ వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒప్పుకొనేవారు.. పాత విలన్లను పక్కకు నెట్టేసి ముందుకు దూసుకు పోయారు.

### ఎన్టీఆర్‌కు డూప్‌గా... ప్రోత్సాహం...

ఆ రోజుల్లో అగ్ర కథానాయకుడైన ఎన్టీఆర్ పోలికలు కొన్ని సత్యనారాయణకు ఉండడం బాగా



కలిసొచ్చింది. ఎన్టీఆర్ తొలి ద్విపాత్రాభినయ చిత్రం *రాముడు-భీముడు* సహా మరో ఆరు చిత్రాల్లో ఎన్టీఆర్‌కు డూప్‌గా నటించారు సత్యనారాయణ. తన సినిమాల్లోనే కాకుండా ఇతర నిర్మాతలకు చెప్పి సత్యనారాయణకు మంచి వేషాలు వచ్చేలా చేశారు ఎన్టీఆర్. ఆయన ప్రోత్సాహంతోనే *శ్రీకృష్ణావతారం* చిత్రంలో దుర్యోధనుడి పాత్ర పోషించి పేరు తెచ్చు కున్నారు సత్యనారాయణ.

### హీరోగా 13 చిత్రాల్లో...

*సిపాయి కూతురు* చిత్రంలో తొలిసారిగా హీరోగా నటించిన సత్యనారాయణ తన కెరీర్ మొత్తం మీద *తాత-మనవడు, సంసారం-సాగరం, బంగారు మనసులు, ఈ కాలం దంపతులు, మావూరి గంగ, దేవుడే దిగివస్తే, నా పేరే భగవాన్, జీవితమే ఒక నాటకం, సూర్యచంద్రులు, మొరటోడు, తాయారమ్మ బంగారయ్య, కన్నవారిల్లు* చిత్రాల్లో హీరోగా నటించారు. అలాగే ఆరు చిత్రాల్లో ద్విపాత్రా భినయం చేశారు.

### ప్రతినాయకుడిగానే కాదు... కన్నీళ్లూ పెట్టించారు...

కరడు గట్టిన విలన్ పాత్రలే కాదు కంట కన్నీళ్లు తెప్పించే సాత్విక పాత్రలు కూడా అద్భుతంగా పోషించి, ప్రేక్షకుల అభినందనలు అందుకొన్నారు సత్యనారాయణ. జోరుగా విలన్ వేషాలు వేస్తున్న రోజుల్లో, 'ఇది కూడా చెయ్యి,' అంటూ ఉమ్మడి



కుటుంబం చిత్రంలో సాత్విక పాత్ర వేయించారు ఎన్టీఆర్. అలాగే *శారద* చిత్రంలో కూడా సత్యనారాయణ తన నటనతో ఏడ్పించేశారు. వినోదభరిత పాత్రలు పోషించడంలోనూ తన ప్రత్యేకతను చాటుకొన్నారు సత్యనారాయణ. *దేవుడు చేసిన మనుషులు, తాయారమ్మ బంగారయ్య, ముగ్గురు మూర్ఖులు, ముందడుగు* వంటి చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకుల్ని నవ్వించింది.

ఉత్తమ నటుడిగా, విలన్‌గా అనేక పురస్కారాలు అందుకొన్న సత్యనారాయణ తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ కూడా పొందారు. తెలుగు చిత్రపరిశ్రమకు ఎన్నో సేవలు అందించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలు అందించే కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ గుర్తించకపోవడం దురదృష్టకరమే.

### *అగ్ర హీరోలతో సొంత సినిమాలు*

సత్యనారాయణ సోదరుడు నాగేశ్వరరావుకు నిర్మాణరంగంలోకి ప్రవేశించాలనే కోరిక ఉండేది. అందుకే ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంతో *గజదొంగ* చిత్రాన్ని తొలిసారిగా తన సమర్పణలో నిర్మించారు సత్యనారాయణ. ఆ తర్వాత రమా ఫిల్మ్స్ సంస్థను నెలకొల్పి కృష్ణ, శోభన్‌బాబులతో *ఇద్దరు దొంగలు*, చిరంజీవితో *చిరంజీవి* చిత్రాలు నిర్మించారు. శోభన్‌బాబుతో *అడవిరాజా*, చిరంజీవితో *కొదమ సింహం*, అక్కినేనితో *బంగారు కుటుంబం*, బాలకృష్ణతో *ముద్దుల మొగుడు* చిత్రాలు నిర్మించారు.


### *ఒకే ఏడాది 35 చిత్రాలు...*

1970-90 వరకూ తెలుగు సినిమాల్లో ప్రధాన విలన్‌గా ఆయన ఓ వెలుగు వెలిగారు. 1984లో సత్యనారాయణ నటించిన 35 చిత్రాలు విడుదలయ్యాయంటే ఆ రోజుల్లో ఆయనెంత బిజీనో అర్థం చేసుకోవచ్చు. రోజుకి ఐదారు షూటింగ్స్‌లో పాల్గొనేవారు. ఆయన కోసం హీరోలు సెట్‌లో ఎదురు చూసిన సందర్భాలూ ఉన్నాయి. ఆరు పదుల నట జీవితంలో, ఐదు తరాల హీరోలతో, వందలాది విభిన్న పాత్రలు పోషించి, చరిత్ర సృష్టించారు.

### *ఎన్టీఆర్‌తో 101 చిత్రాలు*

ఎన్టీఆర్ తొలిసారిగా ద్విపాత్రాభినయం చేసిన *రాముడు-భీముడు* చిత్రంలో ఆయనకు డూప్‌గా నటించిన సత్యనారాయణ ఆ తర్వాత కాలంలో ఆయనతో కలసి 101 చిత్రాల్లో నటించడం విశేషం. ఇందులో సాంఘిక, జానపద, చారిత్రక, పౌరాణిక





సినిమాలు ఉన్నాయి. ఎన్టీఆర్‌కు దీటైన విలన్‌గా చాలా చిత్రాల్లో సత్యనారాయణ రాణించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన చివరి చిత్రం శ్రీనాథ కవి సార్వభౌముడు.

### అంతమంది కలిస్తే కైకాల ఒక్కరే!

నటుడిగా సత్యనారాయణ ఎంత గొప్పవారో చెప్పడానికి చిన్న ఉదాహరణ. ఒకసారి బాలీవుడ్ దర్శకుడు, నిర్మాత సుభాష్‌ఘాయ్ సత్యనారాయణను రచయిత కమలేష్ పాండేకు పరిచయం చేస్తూ, 'అశోక్‌కుమార్, అమ్రేష్‌పురి, అంజాద్‌ఖాన్, ప్రాణ్, ప్రేమ్‌నాథ్, సంజీవ్‌కుమార్, షమ్మీకపూర్.. వీరందరూ కలసి ఒకే నటుడిగా రూపొందితే ఈయనవుతారు' అన్నారు. కైకాలకు అందిన గొప్ప కాంప్లిమెంట్ ఇది.

హాస్యనటుడు పద్మనాభం దర్శకత్వం వహించిన శ్రీరామ కథ చిత్రంలో తొలిసారిగా రావణాసురుడి పాత్ర పోషించారు సత్యనారాయణ. ఆ తర్వాత బాపు దర్శకత్వంలో పింజల సుబ్బారావు నిర్మించే సీతాకల్యాణం సినిమాలో మరోసారి ఆ పాత్రను పూర్తిస్థాయిలో పోషించే అవకాశం ఆయనకు వచ్చింది. ఆ తర్వాత సీతారామ వనవాసం చిత్రంలో మరోసారి రావణాసురుడి పాత్ర పోషించారు కైకాల.

### ఆ రెండింటిలో నటించిన ఘనత...

ఎన్టీఆర్ 'దానవీరశూర కర్ణ', కృష్ణ 'కురుక్షేత్రం' చిత్రాలు ఒకే సమయంలో పోటాపోటీగా తయారవుతున్న తరుణం అది. ఈ రెండు చిత్రాల వల్ల తెలుగు చిత్రపరిశ్రమ రెండుగా చీలిపోయింది. ఆ చిత్రంలో నటించిన వారు ఈ చిత్రంలో నటించకూడదనే నిబంధనను ఇరువర్గాలు కఠినంగా అమలుచేస్తున్న సమయంలో రెండు చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషించిన ఘనత సత్యనారాయణకే దక్కింది. దానవీరశూర కర్ణ చిత్రంలో భీముడి వేషం సత్యనారాయణకు ఆఫర్ చేసి, అవతలి చిత్రంలో నటించకూడదని చెప్పారు ఎన్టీఆర్. అప్పటికే కురుక్షేత్రంలో దుర్యోదనుడి పాత్రను వేయమని హీరో కృష్ణ అడిగినట్లు సత్యనారాయణ చెప్పారు. 'ఆ చిత్రంలో నటించడకూడదని చెబుతున్నానుగా' అని ఎన్టీఆర్ కొంచెం కోపంగా అన్నారు. 'దుర్యోధనుడి పాత్ర పోషించాలనే కోరిక నాకు ఉంది. పోనీ మన చిత్రంలో ఆ పాత్ర నాకు ఇవ్వండి,' అని అడిగారు సత్యనారాయణ. 'మన సినిమాలో దుర్యోధనుడి పాత్రను స్పెషల్‌గా డిజైన్ చేస్తున్నాం. ఒక పాట కూడా పెట్టాం. ఆ పాత్ర నీకు సూట్ కాదు. నేనే పోషించాలి,' అన్నారు ఎన్టీఆర్. 'నాకు కూడా దుర్యోధనుడి పాత్ర పోషించాలనే కోరిక ఉంటుంది కదా అన్నయ్యా,' అని మళ్లీ సత్యనారాయణ అనడంతో, 'సరే. రెండూ చేసుకో,' అని అనుమతి ఇచ్చారు ఎన్టీఆర్. దానవీరశూర కర్ణ షూటింగ్ హైదరాబాద్‌లో, కురుక్షేత్రం షూటింగ్ చెన్నైలో జరిగేవి. ఆ రెండు చిత్రాల్లో నటించినంత కాలం అటు ఇటు ప్రయాణాలు చేస్తుండేవారు సత్యనారాయణ.

*ఆంధ్రజ్యోతి సౌజన్యంతో*






విజయా గార్డెన్స్ పాత థియేటర్ అవతలున్న ఆ పొన్నచెట్టు నీడలో కూర్చున్న వేటూరిగారు టేప్ రికార్డర్‌లో నేను ట్యూన్ ప్లే చేస్తుంటే పల్లవి వరకూ విన్నాక ఆపమని సైగచేసి ఏ మాత్రం టైము తీసుకోకుండా,

గోపెమ్మ చేతిలో గోరుముద్దా
రాధమ్మ చేతిలో వెన్నముద్దా
ముద్దు కావాలా ముద్ద కావాలా
ఆ విందా ఈ విందా నా ముద్దూ గోవిందా...

అలా చెప్పకుంటూ పోతుంటే, నేను రాసుకుంటా పోతున్నాను.

ఆ తర్వాత రోజు సాయంత్రం ప్రసాద్ డీలక్స్‌లో రికార్డింగు. జానకిగారి కాంబినేషన్లో పాడ్డానికి చాలా బిజీగా ఉన్న బాలూగారు వచ్చేరు.

''గోపెమ్మ చేతిలో గోరుముద్దా'' అని పాడుతుంటే మిక్సర్ దగ్గర నిలబడి స్పీకర్లోంచి వింటున్న ఇళయరాజా ''అలాకాదు జానకమ్మా ట్యూను ప్రకారం 'గోపెమ్మా చేతుల్లో గోరూ ముద్దా అని పాడాలి,'' అన్నారు.

ఎప్పుడూ ఎక్కువ మాటాడని జానకిగారు, "దీర్ఘాలు లేకుండా పాడితేనే తెలుగుదనం ఉంటుంది రాజా," అన్నారు.

ఇంకోసారి పాడమని కళ్లు మూసుకుని విన్న రాజాగారు, "సరే అయితే," అన్నట్టు తలాడించేరు.

రెండూ, మూడూ బీజీఎమ్స్‌కి మొదట్లో వెనకాల ఏ రిథమూ లేకుండా పాచా (పార్థసారథి) వాయించిన వీణ మహాద్భుతం. రికార్డ్ చేస్తున్న ఆ కేరళా యంగ్ సౌండ్ ఇంజనీర్ ఎమ్మి చాలా బాగుందన్నట్టు కళ్లు మూసుకుని తలాడిస్తున్నాడు.

రికార్డింగైపోయేక ఆ రాత్రి పేమెంట్ తీసుకుని ఓచర్ మీద సంతకం పెడ్తున్న పాచా దగ్గరకెళ్లి, "చాలా బాగా వాయించేవు," అన్నాను.

అందగాడైన ఆ అరవ బ్రాహ్మడు నా భుజమ్మీద చెయ్యేసి, "ఒరే వంశీ! ఈ సాలిగ్రామంలో ఒక బిల్డింగ్ కట్టరా. నిండు పౌర్ణమి రోజు ఆ ఇంటి టెర్రస్‌మీద పరిచిన తివాచీపైన కూర్చుని వీణ వాయిస్తాను. ప్రేక్షకుడివి నువ్వొక్కడివేరోయ్," అంటూ నవ్వుతుంటే నేను కూడా నవ్వేసి జరగని ఆ వెన్నెల దృశ్యం ఊహించుకుంటున్నాను.

ఇప్పుడీ రాత్రి గోదారొడ్డునున్న ఈ హోటలు రూములో కూర్చుని అవన్నీ తల్చుకుంటూ ఆ పాట వింటున్న నాకు... ఆ హీరో పేరు రాజు. ఆడు అరకులో పి.డబ్ల్యు.డి. దగ్గర ట్రాలీ పుల్లర్స్‌లో ఒకడు. అప్పుడే రైలు దిగి, ఆ లోయలో అందాల్ని చూస్తున్న ఆ అమ్మాయి కళ్లు చూసేక, హఠాత్తుగా ఆడి మనసూ గొంతూ అదేదోలాగై పోవడంతో అందమైన హిందోళరాగంలో అందుకున్నాడా పాట.

పరుగెట్టుకుంటూ వెళ్లి నిద్రోతున్న ఆ సంగిలి మురుగన రూమ్ తలుపు బాదేను.

తెరిచినతను, "ఏంటీ టైములో?" అన్నాడు.

"పొద్దుట పాటెలా తీద్దామా అని ఆలోచిస్తుంటే కథ ఇలా రాద్దామనిపించింది మురుగన్," అంటూ అతన్ని తోసుకుంటూ లోపలి కొచ్చేసి అనిపించింది తమిళంలో చెప్పేయడం మొదలెట్టేటప్పటికి మూడ్‌లో ఉన్నానేమో మధ్యమధ్యలో తెలుగొచ్చేస్తుంది.




మొత్తం విన్నాక గ్లాసులో ఉన్న ఆ సగం గోదావరి నీళ్లనీ నెమ్మదిగా తాగినా సంగిలి మురుగన్, "ఎందుకూ పనికిరాని ఎదవ కథ చివర్లో కూడా క్లైమాక్సు బాగుంటే ఇంతా అంతా కానంత గొప్పగా ఉంటుంది. కొత్తగా కన్సీవ్ కాబడ్తున్న ఈ కథకి గొప్ప క్లైమాక్స్ స్ట్రైకవ్వాలి నీకు," అన్నాక బయటికెళ్తున్న నన్ను ఆపేసి, "అసలు ఇలాంటి కథలు నాలాంటి జనంతో కలిసి కూర్చుంటే పుట్టవు. రచయిత ఒక్కడే ఒంటరిగా పడాలా అందమైన అవస్థ," అన్నాడు.

ఔననుకుంటూ కదుల్తుంటే మళ్లీ ఆపిన మురుగన్, "ఎంతటి బ్లూ ఫిల్మ్‌కైనా సరే మంచి క్లైమాక్స్ ప్రాణం. అది చూసిన జనం ఎట్టి పరిస్థితుల్లోనూ హర్టవ్వగూడదు," అన్నాడు.

*

విచిత్రం... మండుటెండల్తో మాడ్చేస్తున్న ఆ మే నెలలో పొద్దుట్నుంచీ మబ్బులు, ఒకటే గాలి. చెట్లకొమ్మలు చెలరేగిపోతున్నాయి.

ఏటిగట్టు మీదున్న గూటాల పంపుషెడ్ దగ్గరాగిన మా కారు వెనకే ఇంకో కారు. చూస్తే హీరోయినుంది దాంట్లో.

ఆ పంపుషెడ్ పక్కనేఉన్న ఆ పది సర్వీచెట్ల మధ్యలోంచి చూస్తుంటే గోదావరి మధ్యలో ఇసుక తిప్ప మీదున్న తెల్లటి ఆ నరశింహస్వామి గుడి కనిపిస్తుంది.

"విష్‌పేన్ షాట్‌కి ఇక్కడ పెడదాం కెమెరా," అంటుండగా టపాల్ టపాల్‌మంటూ పడ్తున్నాయి వడగళ్లు. షాకైపోయి వాటినే చూస్తా గట్టు దిగేసి గోదాట్లోకి పరుగెట్టబోతుంటే, "ఏవండీ... వెళ్లొద్దు... వడగళ్లు... ఆగండీ," అరుస్తూన్న ఆడమనిషి.

ఎవరా? అని వెనక్కి తిరిగి చూస్తే-

తెల్లచీరలో నిలబడి ఉన్న ఆ భానుప్రియ.

గాలి దుమారం. ఎడారిలో ఇసక తుఫానులాగా తయారయ్యింది. వడగళ్ల వాన మరీ పెరిగిపోతుంటే వెనక్కి పరుగెత్తుకుంటూ వచ్చేసిన నేను కారులో కూర్చున్నాను. టపటప మంటూ ఆ కారు టాప్ మీద

పడ్తున్న వడగళ్ల చప్పుళ్లు. ఇలాంటి వడగళ్ల వాన చిన్నప్పుడెప్పుడో నాకు ఊహ తెల్సీ తెలీని కాలంలో మా పెదనాన్నగారి ఊరెళ్లినప్పుడు, జవహర్‌లాల్ నెహ్రూ చచ్చిపోయిన వార్త... ఆ సాయంత్రం ఇదిగో అచ్చం ఇలాగే కురిసిందా వడగళ్ల వాన. ఆ తర్వాత మళ్లీ దాన్ని చూడ్డం ఇదే. అసలీ వడగళ్ల వాన ఎలా కురుస్తుంది?

హోటలుకొచ్చేక ఇళయరాజాగారున్న ఆ గదిలో కిటికీ తలుపు తెరిస్తే చీకటీ, వర్షం దానవతలెక్కడో ఉరకలై పరుగెడ్తున్న అఖండ గోదావరి.

*"వైరాగ్యంలోంచి మోక్షం నాకవసరంలేదు. సహస్ర ఆనందబంధాలతో స్వతంత్రం నన్నాలింగనం చేసుకుంటుంది.*

*"ఈ మృణ్మయ పాత్రని అంచుదాకా నింపుతూ వివిధ వర్ణ సురభిళ నూతన మధుధారని నాకై నువ్వు వర్షిస్తావు.*


*"నీ జ్వాలతో నా ప్రపంచం తన సహస్ర దీపాల్ని వెలిగించుకుని నీ ఆలయంలోని పూజాపీఠం ముందు అర్పిస్తుంది.*

*"నా జ్ఞానేంద్రియ ద్వారాన్ని ఎన్నడూ మూయను. నా దృష్టి శ్రవణ స్పర్శానుభవాలు నీ ఆనందాన్ని తీసుకొచ్చి నాకిస్తాయి. నా భ్రమలన్నీ ఆనంద హారతులుగా మండిపోతాయి. నా వాంఛలన్నీ ప్రేమలో ఫలిస్తాయి."*

ఆ టాగోర్ గీతాంజలినలా చదువుకుంటూ పోతుంటే ఆగని ఆ వర్షం, కురిసే కలలకన్య కళ్లల్లో ఆనంద భాష్పాల్లా విశ్రాంతినివ్వడంలేదు.

ఈ షెడ్యూల్ మొదలైనప్పట్నుంచీ అసోసియేట్ డైరెక్టర్ జయకుమార్‌గారు షూటింగ్‌కోసం ఈ సినిమాలో సత్యనారాయణ మూడో కూతురు రుక్మిణి ఇల్లు వెతుకుతానే ఉన్నాడుగానీ, ఏదీ అతనికి సంతృప్తినివ్వడంలేదు. చివరికి మద్రాసు విజయా గార్డెన్స్‌లో వేసున్న ఆ ఇంటిసెట్టు అందరికీ నచ్చడంతో అక్కడ తీసేం క్లైమాక్స్.

కథ ప్రకారం మద్రాసులో ఉండే పెద్ద కూతురైన డబ్బింగ్ జానకి ఇల్లు ఏవీఎం బిల్డింగ్‌లో అనుకున్నాం.



ఆవిడ భర్త వేషం వేస్తున్న గణేష్‌పాత్రోగారు మంచి ఆర్టిస్టు. ఎంతైనా స్టేజివాడు స్టేజివాడేగదా!

ఆచార వ్యవహారాల్ని అవపోసనపట్టిన ఆ శాస్త్రి, అదే సత్యనారాయణగారు తన దగ్గర నర్సుగా చేరి, తన మనవడ్ని ప్రేమించిన ఆ భానుప్రియతో, "ఎవడో క్రిస్టియన్ని ప్రేమించి ఇంట్లోంచెళ్లిపోయిన నా మూడో కూతురు తప్ప తక్కినవాళ్లంతా సాంప్రదాయంలో పుట్టి పెరిగారు. కావాలంటే చూదద్దాగానిరా," అంటా పందెంవేసి మద్రాసు తీసుకొస్తే మొత్తమంతా రివర్సు.

నర్సు భానుప్రియకీ సత్యనారాయణకీ మధ్య ఘర్షణ.

"తాతయ్యగారూ! మీరు ఓడిపోయారు... ఒప్పేసుకోండి," అంటే నసేమిరా అన్న ఆ సత్యనారాయణ, "ఈ పెద్దకూతురు విషయంలో ఏదో జరిగిపోయింది. కావాలంటే హైదరాబాదులో ఉన్న నా రెండో కూతురు ఇంటికొచ్చి చూడు," అంటా ఆ రెండో కూతురైన కాకినాడ శ్యామల వాళ్లుండే హైదరాబాదు తీసుకెళ్లేరు.

సత్యనారాయణ ఛాలెంజ్ చేసినట్టు చాలా నిష్ఠాగరిష్టులే వాళ్లు.

భానుప్రియ వేపు చాలా గర్వంగా చూసిన సత్యనారాయణ, "మరిప్పుడేమంటావ్?" అన్నారు.

రాత్రైంది... ఆ రెండో కూతురింట్లో బండారం బయటపడింది. తల్లి చెబితే, వచ్చిన తాతగారి కోసం కట్టుకున్న సాంప్రదాయమైన దుస్తుల్ని విప్పి పారేసి, స్లీవ్‌లెస్ నైటీలు వేసేసుకున్నాళ్లు డైనింగ్ టేబుల్ చుట్టూ మూగేసి ఫిష్ ఫ్రైలూ, చికెన్ లెగ్‌లూ ఆబగా లాగించేస్తా, ముసలాయన కళ్లబడిపోయారు. అక్కడ్నించి మెడిటేషన్ కెళ్లిపోవాలంటా సందకాడ్నించీ గొడవచేసినా అల్లుడు హేమసుందర్ గదిలో మందుసీసాని మెలిపెట్టి లాగించేస్తా, లౌడ్ స్పీకర్లో వినిపిస్తున్న జనెట్ జాక్సన్ సాంగ్‌కి డ్రాయర్‌తో డాన్సు చేసేస్తా దారుణంగా దొరికిపోయేడా మావగారికి.

దారుణంగా ఆ భానుప్రియ ముందు ఓడిపోయిన ముసలాయన ఇంట్లోంచెళ్లిపోయేడు.

ఇదంతా మద్రాసులో తీసేక ఆ రాజేంద్రప్రసాదూ, భానుప్రియా కలిసి, వెళ్లిపోయిన సత్యన్నారాయణని వెతికే షాట్స్ ఆ హైదరాబాదులోనే తియ్యాలి.

చాలా బిజీ అయిన హీరోయిన్ భానుప్రియ సెకండ్ సన్‌డే రోజు కూడా దొరకలేదు. దాంతో రాజేంద్రప్రసాద్ పక్కన డూప్‌ని పెట్టేసి ఎవరూ పట్టుకోని పద్ధతిలో చీట్ చేసేం. ఇలా చేసి విజయం సాధించిన గొప్పదనం కెమెరామేన్ ఎమ్వీ రఘుది.

తిరిగి వస్తున్నప్పుడు గోదావరి ఒడ్డునే ఉన్న కుమారదేవం గ్రామంలో ఉన్న ఆ ఇంటికి సత్యన్నారాయణ్ని తీసుకెళ్లింది భానుప్రియ. తీరాచూస్తే అదాయన మూడో కూతురైన రుక్మిణి ఇల్లు. క్రిస్టియన్ని పెళ్లి చేసుకున్నా చాలా సాంప్రదాయంగా బతుకుతున్న ఆ రుక్మిణిని చూసిన ఛాందసుడైన సత్యనారాయణలో పరమ పశ్చాత్తాపం.

ఈ సినిమాకి క్లైమాక్సైన ఈ ఎపిసోడ్ని మద్రాసు విజయా గార్డెన్స్‌లో ఉన్న ఆ విలేజ్ సెట్లో తీసేక ఇక పూర్తయిన ఆ సినిమా ఎడిటింగూ, డబ్బింగూ మొదలెట్టేం.

ఆరార్ కోసం ఇళయరాజాగారికి షో వేసే ముందు రామోజీరావుగారికి చూపించడానికి హైదరాబాదు తీసుకెళ్తుంటే రచయిత గణేష్‌పాత్రో కూడా వచ్చారు నాతో.

ఆ హైదరాబాదు ప్రసాద్ లాబొరేటరీస్ ప్రొజక్షన్ థియేటర్లో ఆ డబుల్ పాజిటివ్ చూస్తున్న రామోజీరావుగారి పక్కన కూర్చున్న పాత్రోగారు చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

ఆయన రాసిన డ్రామా సీన్లు తప్పించి మిగతా సీన్లు మొత్తం కామెడీ చేసేసిన నా పద్ధతి చాలా నచ్చింది పాత్రోగారికి.

ప్రొజక్షన్ తర్వాత బయటికొచ్చేక నా భుజమ్మీద చెయ్యేసినాయన అదే అంటే, "అలా మార్పులు చేస్తా వచ్చినందుకు మీరేవన్నా గొడవ చేస్తారేమో అనుకున్నాను," అన్నాను.

"మార్పు మంచిదైనప్పుడు గొడవెందుకు? బాగుంది. పాటలైతే చాలా బాగున్నాయి. ముఖ్యంగా కొన్ని షాట్సు..." అంటుంటే నవ్వేసిన నేను, " నాకేంటో ఆర్టిస్టుల్ని తెగ పరిగెట్టిం చేసినట్టనిపించింది పాటల్లో," అన్నాను.

మాదగ్గరకొచ్చిన బాపినీడుగారు, "ఇప్పుడే బయల్దేరెళ్లి పోయిన రామోజీరావుగారు సాయంత్రం గెస్ట్‌హౌస్‌లో కలుద్దాం అనేసి చెప్పమన్నారు మీకు," అన్నారు.

సాయంత్రం కల్సినప్పుడు, "బాగుంది సినిమా. పాటలు బాగున్నాయి. ముఖ్యంగా 'నిరంతరమూ వసంతములే...' అన్న పాటలో కొన్ని షాట్సు," అన్నారు.

ఆయనకి నచ్చినందుకు సంబరపడ్తుంటే, "ఆ క్లైమాక్స్ పార్టు మట్టుకి రీ షూట్ చెయ్యాలి... ముందు దాని గురించి డిస్కస్ చేయాలి మనం," అంటూ చాలాసేపు మాట్లాడి బయల్దేరేరు.

అక్కడ్నించి అర్ధరాత్రి, అపరాత్రి ఆయనకి ఖాళీ దొరికినప్పుడల్లా డిస్కస్ చేస్తానే ఉన్నాం.

ఒకరోజు సిట్టింగ్‌లో "కామెడీ బాగుందిగానీ ఇంకా ఏవన్నా పెంచితే బాగుంటదనిపిస్తుంది నాకు," అన్నారు రామోజీరావుగారు.

"సరే," అనేసి ఆలోచిస్తుంటే ఆవేళ నన్ను కల్సిన రాళ్లపల్లి "మీతో కొంచెం మాటాడాలి స్వామీ," అంటే "చెప్పండి స్వామీ" అన్నాను.

"మా శిష్యుడొకడు హైదరాబాదు అమృతవాణిలో పనిచేస్తూ ఇప్పుడు మద్రాసు వచ్చాడు. నాటికలూ అవీ రాశాడు. మంచి కామెడీ టింజ్ ఉన్నవాడు. ఒకసారి పంపిస్తాను. మీకేవన్నా పనికొస్తాడేమో చూస్తారా?" అన్నారు.

"అలాగే," అన్నాను.

మర్నాడు ఆలస్యంగా నిద్రలేచి తయారై బయటి కొచ్చేటప్పటికి ఆ మురళీ స్ట్రీట్‌లో మేం అద్దెకుండే ఇంటి గేటు ముందు గోడదగ్గర నిలబడున్నాడో సన్నటి మనిషి. వేసుకున్న లేతరంగు ఖద్దరు లాల్చీ మీద సిగరెట్ నెరుసులు పడ్డ చిల్లులున్నాయి.

నమస్కారం పెడితే పైకి రమ్మన్నాను. వచ్చిన తను హాల్లో ఉన్న అన్వేషణ సెట్ ముందుండే టైపు ఉడెన్ సోఫాలో ఇలా కూర్చున్నాడో లేదో మేకుకి తగిలిన అతని లాల్చీ ఫర్రుమంటూ చిరిగిపోయింది.

అది చూసిన నేను, "కొంచెం చూసుకు కూర్చోండి, ఆమధ్య వచ్చిన ఎస్పీ వెంకన్నబాబుగారి వైట్‌పాంట్ వెనకైతే చాలా దారుణంగా చిరిగిపోయింది," అన్నాను.

పర్లేదన్నట్టు పల్చగా నవ్వినతను, "మీరేవన్నా సీన్లు ఇస్తే కామెడీ డైలాగులు రాస్తాను," అన్నాడు.

"అసలు సీను కన్సీవ్ చెయ్యడం కూడా మీరే చేస్తే ఇంకా మంచి కామెడీ వస్తుందనుకుంటాను," అన్నాను.

"ఔనౌను," అన్నాడతను.

"సినిమా మొత్తం అయిపోయింది. చూసిన ప్రొడ్యూసరుగారు కొంచెం కామెడీ యాడ్ చేయమన్నారు."

"అలాగా!"

"మీకు సీన్లలో విషయం చెబుతాను కన్సీవ్ చేసి డైలాగ్స్ రాయండి."

"అలాగే," అంటూ లేస్తున్నతని లాల్చీ మళ్లీ చిరిగింది. నవ్వేసి సర్దుకుంటూ, "మరెప్పుడు రమ్మంటారు?" అన్నాడు.

"రేపు ఇదే టైముకి," అన్నాను.

"సరే," అంటూ మెట్లు దిగుతున్న అతన్ని, "మీ పేరు చెప్పలేదు," అన్నాను.

"తనికెళ్ల భరణి," అనేసెళ్లిపోయేడాయన.

*

ఇళయరాజాగార్ని కలవడానికి ప్రసాద్ స్టూడియోకెళ్తే కనిపించిన ఇన్‌ఛార్జ్ కళ్యాణం, "ఇవాళ రికార్డింగ్ కాన్సిలయ్యింది ఇంటికెళ్లు సామీ," అన్నాడు నాతో.

"సరే," అంటూ వెనక్కి తిరిగొస్తుంటే 'వైరం' కనిపించాడు. పక్షుల అరుపులూ, రైలుకూతలు లాంటి

సౌండ్ ఎఫెక్ట్స్ ఫైనల్ మిక్సింగ్‌లో ఇచ్చే ఆ వైరం మద్రాసులో ఉన్న ఈ ఎఫెక్ట్స్ ఇచ్చేవాళ్లందరికీ మాస్టర్. ఎంత సెన్సిటివ్ సౌండన్నా సరే మా గొప్పగా ఇచ్చేసే ఆ సన్నగా, నల్లగా, పొడుగ్గా ఉండే వైరం మేండలిన్ కూడా వాయిస్తుంటాడు. శబ్దాలకి సంబంధించినవి అతను తమిళంలోనూ, ఇంగ్లీషులోనూ చెబుతుంటే ఒక గ్రంథం రాయొచ్చు. ఇంతా చెప్పిన నేను ఆఖర్లో చెప్పేదేంటంటే ఆ వైరమ్‌కి పుట్టు చెవుడు. కడాకర్లో చెప్పేదేం టంటే ది గ్రేట్ బాలూ మహేంద్ర, తనూ ఫొటోగ్రఫీ, డైరెక్షన్ చేసిన ఒక సినిమాని ఈ వైరంకి అంకితం చేసేరు.

మురుగేసన్ స్ట్రీట్‌లో ఉన్న ఇళయరాజాగారి తెల్లటి ఆ సొంతింటి వీధిగుమ్మం ఈ వీధిలో ఉంటే, దొడ్డి గుమ్మం వెనకున్న వ్యాసారావు స్ట్రీట్‌లో ఉంది. అంత పెద్దింట్లో మూల ఎక్కడో తచ్చాడే ఇళయరాజా అమ్మగారు నన్ను చూసి, "మొన్నొక సినిమా చూపించావు ఇంకో సినిమా నాకు మళ్లీ ఎప్పుడు చూపిస్తావు అప్పా?" అంది.

"రెడీ అవుతుంది తొందర్లోనే తీసుకెళ్తానమ్మా," అన్నాను.

"మొన్న ఆటోలో తీసుకెళ్లావని అబ్బాయి తిట్టాడుగదా నిన్ను... ఈసారి కార్లో తీసుకెళ్లు అప్పా," అంది.

"అలాగే అమ్మా," అంటుండగా లోపల్నుంచా ఇళయరాజాగారు బయటికొచ్చేటప్పటికి ఈవిడ లోపలి కెళ్లిపోయేరు.

హాల్లో ఉన్న ఆ సోఫాలో ఆయన కూర్చున్నాక ఇవాళ రికార్డింగెందుకు కాన్సిలైందో చెప్పేరు. ఆ తర్వాత అదీఇదీ మాటాడుతుంటే కాఫీ వచ్చింది లోపల్నించి.

తాగుతున్న నాతో, "నా ఫస్ట్ ఫిల్మ్ అన్నక్కిళి చూశావా?" అన్నారు.

"చూశాను," అన్నాను.

"ఎక్కడా?"



"పాండీబజారులో ఉన్న రాజకుమారి థియేటర్‌లో అనుకుంటాను."

"అందులో 'సొందమిల్లై బంధమిల్లై వాడుది ఒరుపరువై' అన్న పాట విన్నావా?"

"చాలాసార్లు విన్నాను. అది నా ఫేవరేట్ సాంగ్," అన్నాను.

"ఆ పాట ఎవరిదో తెలుసా?"

"మీరేకదా మ్యూజిక్ డైరెక్టరు?"

నవ్వేసిన ఇళయరాజా, "నేనేకానీ, చిన్నప్పుడు మా అమ్మ పాడే జోలపాట అది," అంటా లోపలికెళ్లినావిడ్ని చూపించి, "ఆవిడ పాటని కాపీ కొట్టి, నా ఫస్ట్ ఫిల్మ్‌లో పెట్టాను," అంటా నవ్వేరు. ఇంకాసేపయ్యాక, "ఎంత వరకూ వచ్చింది నీ సినిమా?" అన్నారు.

" క్లైమాక్స్ ఒకటి రీషూట్ ఉంది. తొందర్లో ఆరార్‌కి వచ్చేస్తుంది."

"రీషూట్ ఎందుకూ?" చెప్పేను.

"కాయితాలమీద రాసి వాటిని చింపు కానీ, ఫిల్మ్ పాడుచెయ్యకు. నీకే కాదు చాలామందికి చెప్తుంటానీ

అంటూ చాలా చెప్పేక, “అలా గలాగే,” అని మరి బయల్దేరేను.

*

అనుకోగా అనుకోగా ఒక క్లైమాక్స్ ఫైనలైజ్ అయ్యింది.

ఆ ఆదివారం హైదరాబాద్ అన్నపూర్ణా స్టూడియోలో షూటింగ్. రుక్మిణి వేషం వేసే అనిత భర్త కేరెక్టరు అంతకుముందేసిన ఆ చీరాల స్టేజి ఆర్టిస్టు గాకండా స్నేహం శంకర్ చేస్తున్నారు.

ఆవేళ్టితో ఆ క్లైమాక్స్ పని పూర్తయ్యాక ఎడిటింగూ, డబ్బింగూ, ట్రిమ్మింగూ చేసేసేక మొత్తం సినిమాని మళ్లీ చూసిన రామోజీరావుగారు థియేటర్లోంచి బయటికొస్తా, “ఇప్పుడు బాగుంది సినిమా. మిగతా పన్లు కానియ్యండి మరి,” అన్నారు.

నవ్విన నేనింకేం మాటాడలేదు.

“ ‘ఆ నిరంతరమూ వసంతములే’ పాటలో షాట్స్ ఎక్కడ తీశావు?” అన్నారు.

“మద్రాసు శివార్లలో ఉన్న మణిమంగళం అన్న విలేజ్‌లో సార్,” అన్నాను.

“అలాగా!” అంటూ నవ్వినాయన కారెక్కెళ్లిపోయేరు.

*

నేనూ, మిక్కిలినేని జగదీష్‌బాబు, బాపినీడుగారూ కలిసి ఆరార్ డేట్స్ ఫైనలైజ్ చేస్తాడని ఇన్‌ఛార్జ్ కళ్యాణం దగ్గరకి తిరుగుతున్నపుడు, “ఎంతయిందండీ బాపినీడుగారూ ఈ సినిమా బడ్జెట్టు?” అన్నాను.

కళ్లు మూసుకుని లెక్కగట్టినా బాపినీడుగారు ఫస్ట్ కాపీ వచ్చేటప్పటికి ఇరవై రెండు లక్షలదాకా అవ్వుద్దన్నట్టు చెప్పేరు.

తిరగ్గా తిరగ్గా మా డేట్స్ ఫైనలైజ్ అవ్వడంతో ఆరోజునించీ ఆరార్ మొదలైందా ప్రసాద్ డీలక్స్ థియేటర్‌లో.

అది జరుగుతుండగా కలుస్తున్న తర్వాతి సిన్మా ప్రొడ్యూసర్లకి ఆమధ్య రాజమండ్రిలో అనుకున్న స్టోరీలైన్ చెప్పేను. వినేసెల్లి పోయినాళ్లు ఆ మర్నాడొచ్చి “బాగుందండీ. అయితే, సినిమా అంతా అరకులో ఉంటుందా?” అన్నారు.

“నైన్టీ పర్సెంట్,” అన్నాను.

“మ్యూజిక్ ఇళయరాజాగారే కదా?”

“అంతేగదా?” అనేసి థియేటర్లోకెళ్తే అప్పుడే అక్కడికొచ్చిన నాతో,

“రీలు చూస్తున్నప్పుడు పక్కన లేకుండా ఎక్కడికెళ్లావ్?” అన్నారు రాజాగారు.

“ఎవరో వస్తేనీ...” అంటూ ఆగి, “ఏవన్నా చెప్పాలా నాకు?” అన్నాను.

“ఔను,” అన్నారు.

“ఏంటీ?”

“ఈ సినిమా కూడా బాగా ఆడేలాగుంది,” అన్నారు.

*

ఆ ప్రేమించు పెళ్లాడు సినిమా ఫస్ట్ కాపీ వచ్చింది.

ఆ సాయంత్రం ఆండాళ్ ప్రివ్యూ థియేటర్‌లో వేసిన ఆ ఫస్ట్ ప్రొజక్షన్‌కు చాలామంది ప్రముఖుల్తోపాటు గురువులు కె. విశ్వనాథ్‌గారు కూడా ఫ్యామిలీతో వచ్చారు.

షో అయ్యాక నా దగ్గరకొచ్చిన స్టిల్స్ సత్యనారాయణ, “ విశ్వనాథ్‌గారి వెనకాలే కూర్చుని చూశాను సినిమా,” అన్నాడు.

“అవునా?” అన్నాను.

“ఇంటర్వెల్లో వారి భార్య జయలక్ష్మిగారితో ఈ మాట అంటుంటే విన్నానయ్యా,” అన్నాడు సత్యం.

“ఏ మాటా?” అన్నాను.

“ఇతను ఇస్తున్న ఇంటర్వ్యూల్లో అదీ మన దగ్గర పనిచేసినట్టు చెబుతున్నాడుగానీ, ఈ సినిమా చూస్తుంటే ఇతన్లో ఆ భారతీరాజా లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. భారతీరాజా... భారతీరాజా అనడం విన్నాను,” అంటూ నవ్వేడా స్టిల్స్ సత్యన్నారాయణ.

ఐపోలేదింకా


VILLAASAM
BY
AUGMENTED REALTY
www.villaasam.com
Wishes you a
MERRY CHRISTMAS &
HAPPY NEW YEAR
₹ 3.1 cr* onwards
Possession by
April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
For more details contact
96903 88888
kapuluppada, Vizag
Visit www.villaasam.com
Scan the code to download our brochure
*T&C Apply

* చంద్ర కన్నెగంటి

# ఉన్నట్టుండి...



## 1

పిల్లలిద్దరినీ, ముందు రాత్రి స్లీపోవర్‌కి వచ్చిన వాళ్ల ఫ్రండ్స్ ఇద్దరినీ తీసుకుని ఐహాప్‌కి వెళ్లామా ఆదివారపు ఉదయం. అదొక ఆనవాయితీగా మారింది ఎప్పుడో. దారంతా వాళ్లకేం కావాలో ఒకరిని మించి ఒకరు చెప్తూనే ఉన్నారు. కారాపగానే బయటికి ఉరికారు వెచ్చటి ఎండలోకి కేకలూ నవ్వులతో పాటు.

"నెమ్మదిగా, నెమ్మదిగా కార్లు వస్తాయి చూసుకోండి!" అని వసు అరుస్తూ వాళ్ల వెనకే.

పక్కన చెట్లు నిండుగా పూచి ఉన్నాయి. గాలి హాయిగా చుట్టుకుంటూ ఉంది. ఎదురొస్తున్న ముసలి జంటలోని ఆవిడ, "ఎంత బావుంది ఈరోజు!" అని పలకరింపుగా అంది.

"అవును, స్ప్రింగ్ వచ్చింది కదా!" అని బదులు చెప్పి లోపలికి నడిచి చూస్తే డైనింగ్ హాల్ అంతా సందడి సందడిగా ఉంది.

గ్రీటర్ పిల్లల గొడవ చూసి నవ్వుకుంటూ వాళ్ల ఫేవరెట్ కార్నర్ సీట్లలో కూచోబెట్టి వెళ్లాడు. మెనూ తెరిచి ఎవరికి ఏం కావాలో అరుస్తూ చెప్పుకుంటున్నారు పిల్లలు. వెయిట్రెస్ వచ్చి ఆర్డర్ తీసుకుని వెళ్లింది. చుట్టూరా ఎవరి మాటలూ, నవ్వుల్లో వాళ్లున్నారు. పిల్లలూ మిగతా రోజంతా ఏం చేయాలో ప్లాన్ వేస్తున్నారు. ఎవరో ఒక పాప అన్ని టేబుల్స్ వద్దకూ వెళ్లి తన షూస్ మీద వెలుగుతున్న బల్బుల్ని చూపిస్తూ తిరుగుతూంది. వాళ్ల అమ్మ వచ్చి నవ్వుతూ సారీ చెప్పి తీసుకు వెళుతూంది.

అంతలో ఒక మగగొంతు గట్టిగా వినిపించింది. ఏమయిందో అర్థంకాలేదు కానీ అటువైపు చూస్తే రెండు వరసల అవతల ఒకతను పైకి లేచి టేబుల్ పై గుద్దుతూ, 'నెవర్ నెవర్ నెవర్!' అని కోపంగా అరిచి, కుర్చీ వెనక్కు నెట్టి విసురుగా బయటికి వెళ్లిపోయాడు. ఎదురుగా కూచుని ఉన్నామె చెంపల మీద కారుతున్న కన్నీటిని తుడుచుకోకుండా అలాగే బిత్తరపోయి చూస్తూంది.

కొన్ని సెకన్లు రెస్టారెంటంతా నిశ్శబ్దంగా అయింది. అతనివైపు చూస్తున్న అందరి కళ్లూ ఆమె వైపు తిరిగాయి. ఆమె తలవంచుకుని మొహం దాచుకోవడంతో తలలు తిప్పుకున్నారు. ఆమెకు మరింత ఇబ్బంది కలిగించకూడదన్న సామూహిక ఒప్పందానికి వచ్చినట్టు ఏం జరగలేదన్నట్టు అందరూ తమ మాటలు కొనసాగించారు. పిల్లలు, 'దట్స్ మీన్!' 'హౌ రూడ్!' అని గుసగుసలుగా అంటున్నారు.

వసు, "వాడికేం పోయే రోగం! పీడా పోయిందిలే!" అంటూంది చెవిలో.

చెరువులో ఒక రాయి పడి బుడుంగున మునిగినా అలలేవీ రేగకుండా ఉన్నట్టుంది కానీ ఆ బరువు తెలుస్తూనే ఉంది. విచారం పల్చగా అంతా కమ్ముకున్నట్టయింది.

వెయిట్రెస్ ఒకామె ఆమె వద్దకు వచ్చి పక్కనే మోకాళ్ల మీద కూచుని చుట్టూ చేయి వేసింది. నెమ్మదిగా ఓదార్పు మాటలేమో ఆమె చెవిలో చెప్తూంది. ఆమె దుఃఖం తగ్గుతూందో, ఎక్కువవుతూందో తెలియడంలేదుగానీ ఆమె ఎలాగో ఈ దుఃఖాన్నుంచీ, కష్టాన్నుంచీ తేరుకోగలదన్న భరోసా కలిగింది. ఆ ఒక్క చేయీ అక్కడి సమూహాన్నంతా దగ్గరకు తీసుకున్నట్టు అనిపించింది.

చుట్టూరా మాటలు నెమ్మదిగా పుంజుకుని మునుపటి వాతావరణం కొనసాగింది.



*చంద్ర కన్నెగంటి 1 మార్చి 1960న గుంటూరు జిల్లా సొపాడులో జన్మించారు. వీరి మొదటి కథ ఆలంబన 1977 ఆంధ్రపత్రికలో అచ్చయ్యింది. మూడోముద్రణ కథాసంపుటి, ఒక కవితాసంపుటి ప్రచురించారు. యాభైకి పైగా కథలు రాసారు. తానా ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డాలస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, నివాసం.*

## 2

వాళ్లమ్మగారు వచ్చారని ఆ మధ్యాహ్నం వేణు వాళ్లింటికి వెళ్లాం. మేం కూచుని కబుర్లు చెప్పు కుంటుంటే వాళ్లమ్మగారు వచ్చారు. బడలిక తెలుస్తోంది కానీ ప్రసన్నంగా ఉందామె మొహం.

మమ్మల్ని పరిచయం చేశాక, "ప్రయాణం బాగా అయిందా?" అని అడిగితే నవ్వుతూ తలూపింది.

ఇంకో రెండు ప్రశ్నలకూ సైగలతోటే సమాధానా లివ్వడం చూసి, "గొంతు పాడయ్యిందా ఆంటీ, ఫ్లైట్ ప్రయాణమయితే నాకూ అంతే!" అని సుమ చెపుతూ ఉంటే వేణు అడ్డుపడి, "కాదు, అమ్మకు మాట రాదు!" అని చెప్పాడు.

వేణుతో మాటల్లో ఆ విషయం ఎప్పుడూ రాలేదు.

కాసేపయ్యాక ఆమెను పడుకోమని చెప్పాడు వేణు. "జెట్ లాగ్ ఇంకా వదల్లేదు అమ్మకి," అని మాతో చెప్తూ. తను తెచ్చినవి మాకు ఇమ్మని సైగల తోటే గుర్తుచేసి ఆమె లోపలికి వెళ్లిపోయింది.

"సారీ, అమ్మగారికి మాటలు రావని తెలియదు!" సుమ అంది వేణుతో.

"మాటలు రావని కాదండీ, అత్తయ్య మాట్లాడరు!" వేణూ వాళ్లావిడ అంది.

"అదేమిటీ?" అని అడిగితే చెప్పడానికి వేణు ఇబ్బంది పడుతూంటే వాళ్లావిడ, "చెప్పండి, పర్లేదు!" అంది.

"మా చిన్నప్పుడు చెల్లి బర్త్‌డే పార్టీలో పిల్లల మధ్య ఏదో గొడవయ్యింది. మా నాన్నకు కోపం వచ్చి నన్ను కొట్టబోతే అమ్మ అడ్డుకుని నాన్నకు సర్దిచెప్ప బోయింది. చుట్టూ చుట్టాలూ, స్నేహితులూ ఉన్నా రనయినా చూసుకోకుండా, 'నువ్వు నోర్మూయ్యి. ఇంకొక్క మాట మాట్లాడకు!' అని గట్టిగా అరిచాడు ఆయన. అంతే. అప్పటినుంచీ ఒక్క మాటా మాట్లాడ లేదు."

"ఛ! అదేమిటీ? ఎవరూ నచ్చచెప్పలేక పోయారా?"

"అన్నీ అయ్యాయి. నాన్న బ్రతిమలాడటాలు, బెదిరింపులు, మౌనవ్రతాలూ, మా ఏడుపులూ. పెద్ద వాళ్లూ, సన్నిహితులూ అంతా ప్రయత్నించారు. చివరికి వదిలేశారు."


కొద్దిసేపు ఆగి అన్నాడు. "అలా ఉండడంలో విచారమూ, నిరసనా ఎప్పుడూ కనపడలేదు. తనకు అలాగే బాగున్నట్టు అనిపిస్తుంది. అందరమూ అలవాటు పడిపోయాం."

"అయ్యో, ఎందుకలా?"

బదులు లేనట్టు చేయి తిప్పుతూ, "అందుకే అమ్మకు మాట రాదని చెప్తాం!" అన్నాడు.

కాసేపటిదాకా ఎవరూ ఏం మాట్లాడలేదు.

*ఈమాట అంతర్జాల పత్రిక*
*జూలై 2021*



FIA HOME FOODS ™®

we love food



It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.



Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!






Foodies In Andhra #Luv Fia

TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com

కథ 2021లో ప్రచురితమైన అమెరికా తెలుగు కథ

# ఆఖరి చూపు



* సాయిబ్రహ్మానందం గొర్తి

ఒక్కసారి ఉలిక్కిపడి నిద్ర లేచి అతను చుట్టూ చూశాడు. దూరంగా సోఫాలో ఆమె కూర్చునుంది.

"ఏమయ్యింది? నిద్ర పట్టలేదా?" అడిగాడు.

లేదన్నట్లు తలూపి, ఓ క్షణం తర్వాత తనే అంది.

"రాఘవ పోయాడట. సరళ వాట్సాప్ చేసింది."

రాఘవెవరో అతనికి బాగా తెలుసు.

"అనూకి చెప్పావా?" లేదన్నట్లు తలూపింది.

"నేను హైద్రాబాద్ వెళదామనుకుంటున్నాను. వస్తానంటే అనూతో కలిసి..."

"ఎప్పుడు పోయాడట?" ప్రశ్న వేశాడు.

"నిన్న రాత్రి," జవాబిచ్చిందామె.

"నేను ఫ్లైట్ దొరుకుతుందో లేదోనని వెతికాను. ఉదయం 8:30కి హైద్రాబాద్ ఫ్లైట్ ఖాళీగానే వుంది. నువ్వు లేచాక చెబుదామని ఆగాను. ఒక్కసారి వెళ్లి చూసొస్తాను, అనూతో కలసి. అమెరికాలో ఉంటే ఎలాగూ రాలేని పరిస్థితి. ఎలాగూ ఇండియా వచ్చాం. ఎట్ లీస్ట్..." మాటలు మధ్యలో ఆపేసింది ఆమె.

"మనం రేపుదయమే మైసూరు వెళదామని ప్లాన్ చేశాం," అతనూ మధ్యలోనే ఆపేశాడు.

"అక్కడెంతోసేపుండం. సాయంత్రం ఫ్లైట్‌కి తిరిగొచ్చేస్తాం."

అలాగే అన్నట్లు తలూపాడు. టికెట్స్ బుక్ చేయడానికని ల్యాప్‌టాప్ తీశాడు.

"నేను బుక్ చేస్తానులే. నువ్వెళ్లి అనూని నిద్రలేపి విషయం చెప్పు. నేను ఇప్పుడే సరళకి ఫోన్ చేసి చెబుతాను. వచ్చేవరకూ బాడీని వుంచమని," అంటూ సోఫాలోంచి లేచింది.

అతను డోర్ తీసుకొని పక్క గదిలోకి వెళ్లాడు. ఈలోగా ఆమె టికెట్స్ బుక్ చేయడానికి ఆయత్తమయ్యింది.

ఓ పదినిమిషాల తరువాత రుసరుసలాడుతూ వచ్చింది అనూ.

"మామ్! వాడు పోయాడు. పీడా వదిలింది. ఐ యామ్ నాట్ కమింగ్."

ఆమె మాట్లాడలేదు. అతను వాళ్లిద్దరికేసీ చూస్తున్నాడు, ఏం చెప్పాలో తెలీక.

"నీకు రావడం ఇష్టం లేకపోతే మానెయ్! పిచ్చి వాగుడు వాగకు," కోపంగా అంది.

అనూ వినే పరిస్థితిలో లేదని ఆమెకు తెలుసు.

"టికెట్స్ బుక్ చేశాను. రిటర్న్ ఫ్లైట్ అయిదింటికి వుంది. నేను కాస్త ఫ్రెష్ అయి వస్తాను. నువ్వూ రెడీ కా!" అంటూ ఆమె బాత్రూమ్ వైపుగా వెళ్లింది.

"అనూకి ఎంతో సర్ది చెప్పాను. ఒక్కసారి ఆఖరి చూపైనా చూసిరమ్మని," కారులో ఎయిర్‌పోర్టు వెళుతుండగా నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ అన్నాడతను.

"దానిష్టం. నాకైతే వెళ్లాలనిపించింది. అదీ ఇండియాలోనే వున్నాం కనుక. వెళ్లలేకపోయానన్న గిల్ట్‌ని జీవితాంతం మొయ్యదల్చుకోలేదు. రాఘవకి నేనంటే పిచ్చి ప్రేమ. టూ మచ్ పొసెసివ్‌నెస్. అదే అతన్నుండి పారిపోయేలా చేసింది. మంచాడే. కానీ మూర్ఖుడు. ఎనీవే హీ ఈజ్ గాన్! అనూకి ఎందుకు అతనంటే చీదరింపో నాకర్థం కాదు. నిజానికి అతనికి అనూ అంటే వెర్రి ప్రేమ," మనసులో మెదిలే ఆలోచన్లు పైకి అందామె.

"నువ్వు ప్రయాణమవుతావని నేననుకోలేదు. ఎలాగూ తెగిపోయిన రిలేషన్ కదా అనుకున్నాను," కారులోంచి బయటకు చూస్తూ అన్నాడు.

"చెప్పానుగా. లోపలెక్కడో మిగిలున్న చిన్న గిల్ట్. నిజానికి రాఘవే మన పరిచయానికి కారణం కూడా. నాకతనిమీద కోపంలేదు. అలాని అతన్ని తట్టుకోలేను కూడా. ఆ సఫొకేషన్ భరించలేను." ఒక్కసారి



***సాయి బ్రహ్మానందం గొర్తి 16 జూన్ 1965న అమలాపురంలో జన్మించారు. వీరి మొదటి కథ పాపం సుబ్బారావు 1980లో ఆంధ్రప్రభ వారపత్రికలో అచ్చయ్యింది. సరిహద్దు కథాసంపుటి, రెండు నవలలు వెలువరించారు. అరవైకి పైగా కథలు రాసారు. నాటకాలు రాసారు, ప్రదర్శించారు. 2006లో పంచమ ధర్మం పద్యనాటకానికి నంది బహుమతి లభించింది. వీరి అంతర్జ్వలన నవల సంస్కృతభాషలోకి అనువాదమయ్యింది. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం శాన్‌హోసెలో కంప్యూటర్ ఇంజనీర్‌గా నివాసం.***

గట్టిగా బయటకి ఊపిరి వదిలిందామె.

"అంటే ఈ పన్నెండేళ్లలో ఇంకా అతన్ని మర్చిపోలేదా?"

"మర్చిపోయానని అబద్ధం చెప్పలేను. అలాని గుర్తు రాకుండానూ లేడు. గుర్తు రానట్టు పైకి నటిస్తామంతే. రిలేషన్స్ తెంచుకున్నంత సులువుగా ఆలోచన్లూ, అనుభవాలూ ఓ పట్టాన తెగవు. ఐ జస్ట్ మూవ్‌డ్ ఆన్."

"యూ ఆర్ బ్రూటల్లీ ఆనెస్ట్," అన్నాడతను.

"రాఘవ నా ఫేవరెట్ రైటర్. కాలేజీలో వున్నప్పుడు అతని రచనలు చదివి పిచ్చెక్కిపోయేది. చెప్పానుగా, నేనే అతని వెంటపడ్డాను. నా అందం చూసి అతను పడిపోయాడు. రియాలిటీ ఈజ్ స్ట్రేంజర్ దేన్ ఫిక్షన్! ప్రేమ వేరు. జీవితం వేరు. అందం, ఆకర్షణ, మొదటిదానికి ఇన్వెస్ట్‌మెంట్! ఆదాయం, దాని ఫ్లిప్ సైడ్! ఫ్రస్ట్రేషన్ బ్రేక్స్ ఎమోషన్స్- ఎందుకొచ్చిన జీవితమని ఇద్దరికీ అనిపించిన క్షణాలు సవాలక్ష పుట్టుకొస్తాయి పైకి వెళ్లగక్కలేకపోయినా. ప్యూర్ లవ్ అనేది ఒక మిత్," కళ్లెగరేస్తూ అందామె.

గట్టిగా నవ్వాడతను.

"జస్ట్ మనీ ఒకటేనా అతన్నుండి నువ్వొచ్చెయ్యడానికి?"

"కాదు. నా అందం. అతను ఒక సినిమాకి పనిచేశాడు. పత్రికల్లో పని చేసేకంటే, సినిమా అయితే కాస్త డబ్బులు ముడతాయని. ఒకసారి షూటింగ్‌కి నన్నూ తీసుకెళ్లాడు. ఆ సినిమా హీరో నాతో చనువుగా మెదలడం అతనిలో మొగాణ్ణి కెలికింది. చిన్నాచితకా అనుమానాలు. అలాని అతను నన్నెప్పుడూ తిట్టలేదు, కొట్టలేదు. అతన్ని భరించే ఓపిక లేకపోయింది. ఆ తరువాత నీతో పరిచయం... అలా. ఒకటైతే చెప్పగలను. అతనికి అనూ అంటే పిచ్చి, ప్రాణం. మాకు ఏం కావాలంటే అవి తెచ్చిచ్చేవాడు. వన్ వే ఐ పిటీ హిమ్. ఎనీ వే హీ ఈజ్ నో మోర్."

ఎయిర్‌పోర్టులోకి దారితీసిందా కారు.

*

ఎయిర్‌పోర్టు నుండి హోటల్‌కి తిరిగొచ్చేసరికి అనూ టీవీ చూస్తోంది.

తను అడుగు పెట్టగానే కంగారుగా ఛానల్ మార్చడం గమనించాడు.

"అమెరికాలో వున్న అన్ని ఛానల్స్ ఇక్కడొస్తున్నాయి డాడ్!" అంది అనూ.

'మోడర్న్ ఫ్యామిలీ,' టీవీ షో చూస్తోందని అతనికి అర్థమయ్యింది.

మోతాదు మించిన బూతులని ఆ షో అంటే అతనికి చికాకు.

వద్దని ఎన్నిసార్లు చెప్పినా మానదు.

ఏం మాట్లాడకుండా సోఫాలో కూర్చున్నాడు.

"ఏమైంది డాడ్! యూ లుక్ వర్రీడ్!" అంటూ టీవీ ఆఫ్ చేసి దగ్గరకొచ్చి అడిగింది.

"మీ అమ్మ కంట తడి పెట్టడం ఎప్పుడూ చూళ్లేదు..." తల తిప్పకుండానే జవాబిచ్చాడు.

"వాడొక రోగ్! అమ్మ వెళ్లడం, ఐ డోంట్ లైకిట్..." రోగ్ అంటున్నప్పుడు పళ్లు కొరుక్కోవడం గమనిస్తూనే వున్నాడు.

"నీ తండ్రంటే ఎందుకంత హేట్రెడ్? నువ్వంటే ప్రాణంట కదా...!"

అతని మాటలకడ్డొస్తూ అంది- "అమ్మని మానసికంగా హింసించే వాడు... విదౌట్ ఎ రీజన్... హీ ఈజ్ ఎ సైకో... తరచూ కోప్పడేవాడు, తిట్టేవాడు... రూమ్‌లో పెట్టి లాక్ చేసేవాడు... ఇల్లు కదలనిచ్చేవాడు కాదు..."

ఎందుకని అడగాలనిపించలేదతనికి.

సొఫాలోంచి లేస్తూ, అతనన్న మాటలకి విస్తుబోతూ చూసింది.

"రేపెప్పుడైనా నేను కూడా కోప్పడితే... నన్నూ అలాగే తిడతావా...?"

'నో' అన్నట్లుగా తలూపింది అనూ.

*

సాయంత్రం ఏడింటికి ఆమెను పిక్ చేసుకోడానికి ఎయిర్‌పోర్టుకి వెళ్లా డతను.

"ఎలా జరిగింది నీ విజిట్?"

"అన్ని చావు విజిట్స్‌లాగానే ఇదీనూ. నన్ను

చూసి సరళ బావురుమంది. అతను అనారోగ్యంతో మంచం పట్టాడని, లివర్ ప్రాబ్లెమ్స్ అనీ చెప్పింది. చివర్లో అనూని చూడాలని ఏడ్చాడనీ...'' మధ్యలో ఆపేసింది.

''నువ్వొచ్చావని ఎవరూ ఆశ్చర్యపోలేదా?''

''నేనుండగా ఒకరిద్దరు రైటర్స్ వచ్చారు. వచ్చిన వాళ్లల్లో ఒకళ్లిద్దరు నాకు తెలిసినా పలకరించలేదు. ఓ ఫ్లవర్ బొకే పెట్టొచ్చేశాను. ఎవరితోనూ మాట్లాడలేదు. చెప్పానుగా, నే వెళ్లింది నాకోసం. అతనంటే జాలి వుంది. ప్రేమ లేదు. అతన్ని చూశాక అనూ వచ్చుంటే బావుండేదని నాకూ అనిపించింది. ఎంతైనా కన్నతండ్రి కదా? ఇప్పుడు నాకనిపించిన గిల్టే ముందు ముందు అనూకి రావచ్చు అనిపించింది.''

ఆమె గొంతు మారడం అతను గ్రహించాడు.

''అతను నిన్ను రూమ్‌లో పెట్టి తాళం వేసి వెళ్లిపోయేవాడట కదా?'' ప్రశ్న కంటే నువ్వెందుకిది నాకు చెప్పలేదన్న ధ్వని ఆమెను గుచ్చింది. అతనికి అనూ చెప్పిందని అర్థమయ్యింది.

''ఆ సినిమా అతను నా వెంటపడ్డాడు. రెండు మూడుసార్లు ఇంటికి రావడం తెలిసి బయట తాళం వేసుకొని వెళ్లాడు. పైగా అదీ ఒకసారే. ఎదురు తిరిగితే మానేశాడు. అనూకి అతనంటే కోపానికి అదొక కారణం కూడా. నువ్వు రేమండ్ కార్వర్ రాసిన కథ, పాపులర్ మెకానిక్స్ చది వావా? అలాంటిదే మా రిలేషనూ,'' వివరిం చిందామె. ఆ సినిమా అతనితో తనకి శారీరక సంబంధమున్న సంగతి మాత్రం పైకనలేదు.

''చిన్న మనసు గాయపడుంటుంది.''

''నిజానికి మేం వదిలి వెళ్లిపోయామన్న గాయమే అతన్ని ఈ పన్నెండేళ్లూ పిప్పి చేసే సింది. చెప్పానుగా అనూని అతను ఎప్పుడూ పల్లెత్తు మాట అనలేదు.''

వెంటనే హ్యాండ్‌బ్యాగ్‌లోంచి ఒక కవరు తీసి అతని చేతిలో పెట్టింది. ఏంటిది? అన్నట్లు చూశాడు. సీతాఫల్‌మండిలో వున్న రాఘవ ఇల్లు అనూ పేర రాయించాడట. సరళ రిజిష్టర్డ్ వీలునామా ఇచ్చిందని చెప్పింది.

''ఐ డోంట్ థింక్ అనూ విల్ టేక్ దిస్,'' అనుమానంగా అన్నాడు.

ఆమె ఏమీ సమాధానం చెప్పలేదు.

ఇంటికొచ్చాక ఆ కవర్ అతను అనూకి ఇచ్చాడు, మీ డ్యాడ్ ఇచ్చాడంటూ.

''హీ ఈజ్ నాట్ మై డ్యాడ్. యూ ఆర్ మై డ్యాడ్!'' అంటూ ఆ కవర్ విసిరికొట్టింది.


''తప్పు. అది మీ నాన్న నుండి నీకు వారసత్వంగా వచ్చింది. ఇప్పుడు దాని విలువ రెండు కోట్లు వుంటుంది, ముందున్న స్థలంతో కలుపుకొని...'' సర్ది చెప్పాడు.

వెంటనే వెళ్లి కవర్ తెరిచి చూసింది అనూ.

మనుషుల్ని ద్వేషించినంత సులభంగా వస్తువుల్నీ, ఆస్తుల్నీ ద్వేషించలేం.

ఎంతైనా నా వారసత్వం కదా అనుకుందామె.

*ఈమాట అంతర్జాల పత్రిక*
*జూలై 2021*



### తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం
# తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) 23వ మహాసభలు 2023 జులై 7, 8, 9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా తానా వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా బాలసాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023** కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్ ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రెట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10-12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ-1:** కథ సారాంశం, నమూనా బొమ్మలు మాకు 2023 జనవరి 15 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ-2:** ఈ దశకి సుమారు 10 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 10 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2023 మార్చి 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా - మంచి పుస్తకం కలిసి 2023 జులై నాటికి ప్రచురిస్తాము. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా
**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**
**Email: info@manchipustakam.in**

**లావు అంజయ్య చౌదరి**
తానా అధ్యక్షులు

**కన్నెగంటి చంద్ర**
తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**కె. సురేష్**
మంచి పుస్తకం

# తానా నవలల పోటీ - 2023

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017 నుంచి తానా తిరిగి నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎన్నికైన **శప్తభూమి, నీల, ఒంటరి, కొండపొలం, మున్నీటి గీతలు, అర్ధనారి** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కొండపొలం నవల సినిమాగా రూపొందింది. శప్తభూమి, మున్నీటి గీతలు నవలలు కూడా ఆ దారిలోనే ఉన్నాయి. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్ధతకు ఈ పోటీల వల్ల సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా 2023 జులై 7,8,9 తేదీలలో ఫిలడెల్ఫియాలో జరగనున్న 23వ తానా మహాసభల సందర్భంగా తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎన్నిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు తప్పనిసరిగా స్పష్టమైన చేతివ్రాతతో కాని, డిటిపి చేసికాని పంపాలి.
- డిటిపి చేసిన నవలలను **2023tananovel@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పై ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా పూర్తి బహుమతి తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎన్నికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**
- **2021లో బహుమతి పొందినవారు ఈ పోటీలో పాల్గొనరాదు.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 31 మార్చి 2023**

---


*రచనలు పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి-2,**
**'ఎ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్-500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**040-2970 1939**
**Email: 2023tananovel@gmail.com**

**లావు అంజయ్య చౌదరి**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

# మా తండా

## రమేశ్ కార్తీక్ నాయక్

మా తండా ఓ పిట్టగూడు
మా ఇళ్లు పగిలిన గుడ్లు
మా బతుకులు గాలిలో
తేలుతున్న ఈకలు

సూర్యచంద్రులు
కాలాన్ని పొదిగినంత సేపు పొదిగి
దాని పేదాల పై మడతల్ని రాజేసి
ఎగిరిపోతారు

అద్దాలు ఆశల్ని రేకెత్తించి
మా ముఖాల్ని మాకే చుపిస్తూ
సడి లేకుండా చేతిబొక్కల్ని విరిచేసి
రవ్వలా పగిలి గుండెకి గుచ్చుకుంటాయి

మేకలు ఆవులు
బర్రెలు గొర్రెలు
మనుషులు మనసులు
అన్ని ఆశలతో నది అడవుల్ని
తవ్వుకుంటాయి

పోరగాళ్లంతా
ఆకాశంలోని సంత్రా గోలికొసము
రాత్రి చక్కర మిఠాయి కొసము
రెక్కల గుర్రాల్ని గాలికాన్వసు మిద
గీస్తుంటారు

యాడిలందరూ
రాత్రిని ముస్తాబు చేస్తున్న నూనె బుడ్డిని
నిద్ర పుచ్చుడానికి ఒత్తి కళ్లను మూస్తారు

బాపులందరు కాపులా
ఓ కన్ను ఇంట్లో
ఇంకో కన్ను పొలంలో
తలని ఇంటికి బైట పెట్టి
తమని తాము కాగడాల్లా వెలిగించుకుంటారు

మా తండా కతా వింటు
ఇప్పపూలు మత్తుని కక్కుతూ
దు:ఖిస్తాయి



రమేశ్ కార్తీక్ నాయక్ నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి తండా వాసి. రమేశ్ గోర్ బంజారాలకి సంబంధించి తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో సాహిత్యసృజన చేస్తున్న కవి, కథకుడు. బల్దేర్ బండి, ఢావ్లో, కేసులా పుస్తకాలను ప్రచురించారు. అతని ఆంగ్ల రచనలు ***Exchanges: Journal of Literary Translation - University of IOWA, Poetry at Sangam, Outlook India, Live Wire, Indian periodical*** లాంటి ఆంగ్ల పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**




# కథ 2021 ఆవిష్కరణ సభలో తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి







***కరోనా కల్లోలం తర్వాత కాస్త ప్రశాంతంగా ఎటువంటి భయాందోళనలకు తావు లేకుండా స్వేచ్ఛగా కథ 2021 ఆవిష్కరణ సభ 17 డిసెంబర్ 2022న హైదరాబాద్ సారస్వత పరిషత్ హాలులో ఘనంగా జరిగింది. ఈ కథా సంకలనాల ఆవిష్కరణ సభల్లో తానా అధ్యక్షులు పాల్గొనటం ఇదే మొదటిసారి. జంపాల చౌదరి సహకారంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా అందిస్తున్న ఆర్థిక సహకారం వల్ల ఈ సంకలనాలు పాఠకులకు అతి తక్కువ ధరకే లభ్యమవుతున్న సంగతి తెలుగు సాహిత్యలోకానికి తెలిసిన విషయమే.***

వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్‌ల సంపాదకత్వంలో గత 32 సంవత్సరాలుగా నిరాటంకంగా వెలువడుతున్న కథాసాహితి వార్షిక సంకలనాల పరంపరలో 32వ సంకలనం హైదరాబాదులో 17 డిసెంబర్ 2022న హైదరాబాదులోని ప్రముఖ సాహితీవేత్తల, పాఠకుల మధ్య ఆవిష్కరణ జరిగింది.

సభికులకు, వక్తలకు ఆహ్వానం పలుకుతూ సంపాదకుల్లో ఒకరైన వాసిరెడ్డి నవీన్ 32 ఏళ్ల ప్రయాణాన్ని క్లుప్తంగా వివరించారు. అనంతరం అధ్యక్షత వహించిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ కథా సంకలనాల చరిత్రను సోదాహరణంగా వివరిస్తూ, 32 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ కృషిని అభినందించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి తానా నిర్వహిస్తున్న సాహితీ కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు. ఇలా ఆర్థిక సహకారం అందించడానికి తానాకు అవకాశం ఇచ్చిన కథాసాహితి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. భవిష్యత్తులో ఇతర సాహితీ కార్యక్రమాలకు తానా సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సంకలనాన్ని ప్రముఖ సాహితీవేత్త, కథ, నవలా రచయిత, విమర్శకులు ముదిగంటి సుజాతా రెడ్డి ఆవిష్కరించారు. తనకు ఎంతో గౌరవాన్ని ఇస్తూ ఈ సంకలనాన్ని ఆవిష్కరింపజేసినందుకు కథా సాహితికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కృషి ఇలాగే నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ సంకలనంలోని 15 కథల సారాంశాన్ని, ఆ కథల్లోని వస్తు వైశిష్ట్యాన్ని, రూపవిన్యాసాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ కె. సునీతా రాణి తమదైన ప్రత్యేక శైలిలో విశ్లేషించారు.



23వ తానా సభల కన్వీనర్ రవి పొట్లూరి సాహిత్యంతోను, సభ జరుగుతున్న ఈ హాలుతోను తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తానా సాహితీ కార్యక్రమాలను విశదీకరించారు. మరో విశిష్ట అతిథి కె. శివారెడ్డిగారు 32 ఏళ్లుగా కథాసాహితి సంకలనాలతోను, సంపాదకులతోను తనకున్న అనుబంధాన్ని, వారికి ప్రోత్సాహాన్నివ్వడానికి గల కారణాలను వివరించారు. ఈ సభలోనే మరో సంపాదకులు పాపినేని శివశంకర్ రచించిన సరళరేఖలు కథా సంపుటిని, లోయలు-శిఖరాలు కవితాసంపుటిని శివారెడ్డి ఆవిష్కరించారు. తమ ప్రయాణంలోని ఒడిదుడుకులను అధిగమించటంలో సహకరించిన పాఠకులకు, ప్రముఖ సాహితీవేత్తలకు, విమర్శకులకు మరో సంపాదకులు పాపినేని శివశంకర్ కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ సంకలనంలోని 15 కథకులలో పదిమంది కథకులు పాల్గొన్న 'రచయితలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని కథా పరిశీలకులు ఎ.వి. రమణమూర్తి నిర్వహించారు. ఈ రచయితలు తమ కథల నేపథ్యాలను క్లుప్తంగానే అయినా ఆహుతులను ఆ కట్టుకునేట్టుగా ప్రసంగించారు.





Razberry's
*Making Moments Memorable*

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net



శ్రీ అట్లూరి & జలపతి

# తెలుగు సినిమాకి కొత్త కళ

2022 ప్రారంభంలో అంతా అగమ్యగోచరమే. పెద్ద సినిమాల వ్యాపారంపై అప్పుడు అన్ని నీలినీడలే. కానీ క్యాలెండర్‌ని మార్చే సమయానికి తెలుగు సినీమాకిదే బెస్ట్ ఇయర్ అన్నట్లుగా మారింది. అవును... 2022 థియేటర్ల వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించింది. తెలుగు సినిమా ఖ్యాతి ఇప్పుడు ఎల్లలు దాటి, ఆస్కార్ ముంగిట నిలిచింది.

ఇండియాలో ఒకప్పుడు బాలీవుడ్‌దే పైచేయి. 2022లో తెలుగు సినిమాదే ఆధిపత్యం. తెలుగు చిత్రసీమ ఇప్పుడు భారతీయ థియేటర్ల వ్యాపారాన్ని శాసిస్తోంది. ఆ వైభవాన్ని తీసుకొచ్చింది 2022. అందుకే, ఇది తెలుగు సినిమాని మలుపుతిప్పిన ఏడాదిగా చెప్పుకోవచ్చు.

ఒక తెలుగు దర్శకుడి పేరు ఇప్పుడు అంతర్జాతీయంగా మార్మోగుతోంది. తెలుగు సినిమాలు ఇప్పుడు ఇండియా అంతా ఆడుతున్నాయి. పెద్ద హీరో, చిన్న హీరో అనే తేడా లేదు 'కంటెంట్' ఉన్న ప్రతి సినిమా పాన్ ఇండియా సినిమానే అని 2022 నిరూపించింది.

*బాహుబలి 2* వంటి కళ్లు చెదిరే హిట్స్ అందుకున్న సంవత్సరంలోనూ తెలుగు సినిమాల విజయాల శాతం 10%ని దాటలేదు. కానీ, 2022లో అది 15% నుంచి 20% వరకు ఉండడం విశేషం.

2022 జనవరిలో తెలుగు సినిమా వ్యాపారం చప్పగా మొదలైంది. ఊపందుకున్నది మాత్రం ఫిబ్రవరి, మార్చి నుంచి. ఇక ఆ తర్వాత తిరుగు లేకుండా సాగింది థియేటర్ల వ్యాపారం. ప్రతి నెలా ఒక భారీ హిట్ వచ్చింది. ఆగస్టులో అయితే ఏకంగా మూడు చిన్న చిత్రాలు భారీ విజయాన్ని నమోదు చేసి తెలుగు సినిమాకి మంచి రోజులను తెచ్చాయి. ఎన్నో అంచనాలు పెట్టుకున్న పాన్ ఇండియా చిత్రాలు రాధేశ్యామ్, ఆచార్య, లైగర్ వంటివి మట్టికరవగా, అసలు ఏ మాత్రం అంచనాలు లేని కార్తికేయ *2* వంటివి పాన్ ఇండియా సెన్సేషన్ నమోదు చేశాయి. ఇలా 2022లో ఎన్నో ఆశ్చర్యకర ఫలితాలు ఉన్నాయి.

గమ్మత్తేంటంటే ఈ సారి డబ్బింగ్ సినిమాలు కూడా పునర్ వైభవం చూశాయి. ఒకప్పుడు మన తెలుగునాట అనువాద చిత్రాలకు చాలా డిమాండ్ ఉండేది. అయితే, సూర్య, కార్తీ, విక్రమ్, కమల్‌హాసన్ వంటి పెద్ద స్టార్లు కూడా గత మూడు నాలుగేళ్లుగా పెద్ద విజయాలు నమోదు చెయ్యలేక ఇబ్బంది పడ్డారు. కమల్‌హాసన్ సినిమాలను ఒకప్పుడు 20 కోట్లు పెట్టి కొనేవారు. కానీ 2022లో ఆయన సినిమాని 5 కోట్లకు కొన్నారు. అంతగా దిగజారింది అనువాద చిత్రాల మార్కెట్ గత కొన్నేళ్లలో. అలాంటిది 2022లో సీను మొత్తం మారిపోయింది. ఈ ఏడాది విజయం

సాధించిన డబ్బింగ్ చిత్రాల లిస్ట్ చాలా పెద్దది. అంతే కాదు, కొన్ని సినిమాలు మన తెలుగు పెద్ద చిత్రాలకు సమానంగా వసూళ్లను రాబట్టుకున్నాయి.

మనకు డబ్బింగ్ సినిమాలు అంటే తమిళ చిత్రాలే. తమిళం నుంచి తెలుగులోకి అనువాదం అయిన చిత్రాలు ఆడడం అనేది మనదగ్గర ఎప్పటి నుంచో ఉన్న ట్రెండ్. కన్నడ సినిమాలు తెలుగులో ఆడిన సందర్భాలు వేళ్లపై లెక్క పెట్టొచ్చు. కానీ, 2022లో భారీ వసూళ్లు అందుకున్న టాప్ 2 డబ్బింగ్ చిత్రాలు కన్నడ రంగానికి చెందినవే.

ఇక 2022లో ఆడిన చిత్రాలపై ఒక కన్ను వేద్దాం.

## 2022 చిత్రరాజం

ఒక ఏడాది రాజమౌళి సినిమా విడుదలైతే, ఆ ఏడాది మరో సినిమాకి 'మూవీ ఆఫ్ ది ఇయర్' అనిపించుకునే అవకాశం ఉండదు. కొన్నేళ్లుగా ఇదే పద్ధతి. *ఆర్ఆర్ఆర్*తో మరోసారి రుజువైంది ఈ విషయం. రామ్‌చరణ్, ఎన్టీఆర్ హీరోలుగా నటించిన ఈ సినిమా మార్చిలో విడుదలై సంచలన విజయం సాధించినప్పుడు దీని గురించి మాట్లాడుకున్న వాళ్ల సంఖ్య తక్కువే. అంటే, బాహుబలి టైంలో రాజమౌళి పేరు మారుమోగినట్లు మోగలేదు. దానికి కారణం, ఈ సినిమా తెలుగునాట మాత్రమే కొత్త రికార్డులు నెలకొల్పింది. ఇతర భాషల్లో సాధారణ విజయమే నమోదు చేసింది. *బాహుబలి 2* దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో రికార్డులు నెలకొల్పితే, *ఆర్ఆర్ఆర్* తెలుగు నాట మాత్రమే ఆల్ టైం హిట్‌గా నిలిచింది. పైగా ఈ సినిమా విడుదలైన మూడు వారాలకే *కేజీఎఫ్ 2* విడుదలై దుమ్ము దులిపింది. దాంతో, ఆ కన్నడ చిత్రం విజయం ముందు ఇది చిన్నబోయింది.

ఐతే, అనూహ్యంగా *ఆర్ఆర్ఆర్* నెట్ ఫ్లిక్స్‌లో విడుదలయ్యాక ఒక సంచలనంగా మారింది. నెట్ ఫ్లిక్స్‌లో ఈ సినిమా చూసిన అమెరికన్ క్రిటిక్స్, హాలీవుడ్ సెలెబ్రిటీలు తెగ మెచ్చుకోవడం మొదలు పెట్టారు. 2022లో ఇదే బెస్ట్ సినిమా అంటూ పేరొందిన విదేశీ పత్రికలు కొనియాడడంతో అందరి చూపు మరోసారి *ఆర్ఆర్ఆర్* పై పడింది. మెల్లగా ఆస్కార్ బజ్ మొదలైంది. ఇటీవలే *గోల్డెన్ గ్లోబ్* అవార్డుకు నామినేట్ అయింది ఈ మూవీ. ఈ అవార్డుకు నామినేట్ అయిన మొదటి తెలుగు చిత్రం ఇదే. అలా కొత్త చరిత్ర లిఖించింది.

ఇక ఆస్కార్ నామినేషన్లు, అవార్డులు వచ్చే ఏడాది తేలుతాయి. మరోవైపు జపాన్‌లో విడుదలై ఆ



దేశంలో ఉన్న అన్ని భారతీయ చిత్రాల రికార్డులను బద్దలు కొట్టింది. ఆర్‌ఆర్‌ఆర్ పేరు మార్చిలో విడుదలైనప్పటి కన్నా ఏడాది చివర్లో ఎక్కువగా మార్మోగింది. ఏ విధంగా చూసిన 2022 చిత్రరాజం రాజమౌళి చిత్రం. అవును... ఆర్ ఆర్ ఆర్... ది మూవీ ఆఫ్ ది ఇయర్.

ఇక ఇతర సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్లు ఏంటో చూద్దాం (విడుదల తేదీ క్రమంలో).

### బంగార్రాజు

2022 సంక్రాంతికి విడుదలైన ఏకైక పెద్ద చిత్రం... *బంగార్రాజు*. నాగార్జున, నాగచైతన్య కలిసి నటించిన ఈ చిత్రం సోగ్గాడే చిన్ని నాయనకి సీక్వెల్. అంచనాలకు తగ్గేట్లే ఇది మంచి విజయం సాధించింది. కొన్నవారికి లాభాలు తెచ్చిన చిత్రంగా నిలిచింది. నాగార్జున సరసన రమ్యకృష్ణ, నాగచైతన్యకు జోడిగా కృతిశెట్టి కనిపించిన ఈ చిత్రానికి కళ్యాణ్‌కృష్ణ దర్శకుడు.

### డిజే టిల్లు

చిన్న సినిమా పెద్ద హిట్ అంటే ఇదే. ఫిబ్రవరిలో విడుదలైన డీజే టిల్లు బాక్సాఫీస్ వద్ద రీసౌండ్ ఇచ్చింది. హీరో సిద్దూ జొన్నలగడ్డ నటించి, రాసి, అన్నీ తానై




చేసిన ఈ సినిమా పెట్టిన పెట్టుబడికి మూడింతలు లాభం తెచ్చిపెట్టింది. క్రైమ్ రొమాంటిక్ కామెడీగా రూపొందిన ఈ సినిమాలో హీరో తరుచుగా ఉపయోగించిన 'అట్లుంటది మనతోని' అనే డైలాగ్ ఇప్పుడు అందరూ నిత్యజీవితంలో వాడుతున్నారు. అంతగా జనంలోకి వెళ్లిన కామెడీ సినిమా ఇది.

### కేజీఎఫ్ 2 (డబ్)

కళ్లు చెదిరే విజయం అంటే... కేజీఎఫ్-2దే. ఇది కన్నడ చిత్రం. కేజీఎఫ్‌కి సీక్వెల్‌గా విడుదలైన ఈ సినిమా తెలుగునాట ఏకంగా 75 కోట్ల రూపాయల షేర్ అందుకొంది. దీన్ని బట్టి మీరే అర్థం చేసుకోవచ్చు ఇది ఎంత పెద్ద బ్లాక్ బస్టర్. ఇప్పటివరకు తెలుగునాట ఉన్న అనువాద చిత్రాల రికార్డులను ఇది తుడిచి పెట్టింది. రజనీకాంత్‌కి కూడా సాధ్యంకానంతగా మన వద్ద ఈ సినిమా ఆడింది. ఇక ఈ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ పూర్తిగా తెలుగు చిత్రసీమలో పట్టుకుపోయారు.

పాన్ ఇండియా లెవెల్లో బాహుబలి తర్వాత ఆ స్థాయిలో విజయం సాధించిన సౌత్ సినిమా కేజీఎఫ్. యష్ హీరోగా నటించిన ఈ సినిమా సౌత్ కంటే నార్త్ లోనే పెద్ద హిట్టయింది. బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో ఈ సినిమా కల్ట్ యాక్షన్ క్లాసిక్ ఇమేజ్ దక్కించుకుందంటే, ఈ సినిమా ఏ స్థాయిలో ప్రభావం చూపించిందో అర్థం చేసుకోవచ్చు. అలాంటి కేజీఎఫ్ సినిమాకు సీక్వెల్ సిద్ధమౌతోంది. కేజీఎఫ్ ఛాప్టర్-2 పేరిట 2022లో విడుదలకు సిద్ధమౌతోంది. కన్నడ రాక్‌స్టార్ యష్ హీరో పాత్రలో మెస్మరైజ్ చేశాడు. ఈ సినిమా ఇండియా మొత్తంగా చూస్తే 2022లో నెంబర్ వన్ హిట్. అది దీని రేంజ్.

### మేజర్

2022లో తెలుగు నుంచి పాన్ ఇండియా లెవల్లో మంచి విజయం సాధించిన మరో చిత్రం... మేజర్. అడివి శేష్ 2022లో రెండు చిత్రాలు విడుదల చేసి



100 శాతం విజయాలను నమోదు చేసుకున్నాడు. ప్రథమార్థంలో మేజర్ అతనికి పెద్ద హిట్. 26/11 ముంబయి ఉగ్రవాద దాడుల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను కాపాడిన ఆర్మీ ఆఫీసర్ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా మేజర్ సినిమా రూపొందింది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా విడుదల కాగా తెలుగులో, హిందీలో మంచి విజయం సాధించింది.

### విక్రమ్ (డబ్)

లెజండరీ నటుడు కమల్‌హాసన్ కెరీర్‌కి మళ్లీ జీవం పోసిన చిత్రం ఇది. ఆయన పని అయిపోయింది అనుకున్న సమయంలో విడుదలకైనా ఈ చిత్రం ఈ సినిమా దాదాపు 17 కోట్లు కొల్లగొట్టింది. తెలుగు నిర్మాతలు ఈ సినిమాని 5 కోట్లకు కొన్నారు. వచ్చిన లాభం చూడండి ఎంత వుందో. ఇక తమిళనాట కొత్త రికార్డులు సృష్టించింది విక్రమ్. ఈ సినిమాకి లోకేష్ కనగరాజ్ దర్శకుడు. కమల్‌హాసన్‌తో పాటు విజయ్ సేతుపతి, ఫహద్ ఫాజిల్ కూడా నటించారు ఇందులో.

### బింబిసార

ఇది ఎవరూ ఊహించని విజయం. కళ్యాణ్ రామ్‌కి కూడా ఆశ్చర్యమే. ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ కలగలిసిన ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్‌రామ్ ఇష్టపడి నటించారు. కథ మీద నమ్మకంతోనే సొంత బ్యానర్‌లో నిర్మించారు. అయితే, పెద్ద హిట్ అవుతుం దని అతను కూడా ఊహించలేదు. కొత్త దర్శకుడు వశిష్ఠ తీసిన ఈ సినిమా అటు రాజుల కాలాన్ని, ఇటు నేటి కాలాన్ని చూపిస్తుంది. ఈ రెండింటి మధ్య లింక్ ఎలా అనేది ఆసక్తికరంగా మలిచాడు కొత్త దర్శకుడు. ఈ సినిమా కళ్యాణ్‌రామ్ కెరీర్‌లోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది. ఈ ఏడాది బిగ్ హిట్స్ జాబితాలో చేరింది. కొన్న ప్రతి ఒక్కరికీ భారీగా లాభాలు తెచ్చిపెట్టింది.

### కార్తికేయ 2

సినిమా విడుదలకు నెలరోజుల ముందు హీరో నిఖిల్ సిద్ధార్థ్ ఒక స్టేజిపై కన్నీళ్లు పెట్టుకున్నాడు. తన *కార్తికేయ 2* చిత్రానికి థియేటర్లు ఇవ్వడం లేదు అని బాధపడ్డాడు. కానీ నెల తర్వాత అతని సినిమా థియేటర్లలోకి వచ్చాక ఆయనకి ఆనందభాష్పలే రాలాయి. మొదట థియేటర్లు దొరకని పరిస్థితి. విడుదలైన వారం తర్వాత ఎక్స్‌ట్రా థియేటర్లు జత చేశారు డిస్ట్రిబ్యూటర్లు. అంత విజయం సాధించింది.

*కార్తికేయ 2*కి ముందు నిఖిల్ సినిమాలు 15, 20 కోట్లకు మించి వసూళ్లు పొందేవి కావు. ఈ సినిమా ఏకంగా 100 కోట్ల వసూళ్లు అందుకొంది. తెలుగులో ఎంత పెద్ద విజయం సాధించిందో హిందీలో అంత కన్నా పెద్ద హిట్ కావడం విశేషం. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కూడా ఫాంటసీ ఎలిమెంట్ ఉంది. గుజరాత్ నేపథ్యంగా సాగే ఈ కథ హిందీ ప్రేక్షకులకు తెగ నచ్చింది. అలా నిఖిల్‌కి కూడా పాన్ ఇండియన్ మార్కెట్‌ని సృష్టించింది ఈ సినిమా.

### కాంతార (డబ్)

అనువాద చిత్రాలు తెలుగు సినిమాలకు ధీటుగా ఆడాయి ఈ ఏడాది. కేజీఎఫ్ *2* తర్వాత బాగా ఆడిన మరో కన్నడ చిత్రం... కాంతర. 15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ కన్నడ చిత్రం కర్ణాటకలో మంచి ఓపెనింగ్స్ పొందింది. అక్కడ బాగా ఆడుతుందని తెలుగులో కూడా విడుదల చేసి చూద్దామని అను కొంది గీతా ఆర్ట్స్ సంస్థ. అందుకే, పెద్దగా హడావుడి చెయ్యకుండా విడుదల చేసింది. కానీ, ఈ సినిమా ఏకంగా ఐదు వారాలు కలెక్షన్లతో అదరగొట్టింది. 5,



6 కోట్లు కలెక్ట్ చేస్తే గొప్ప అనుకున్న ఈ సినిమా ఏకంగా 25 కోట్లు పొందింది తెలుగునాట.

రిషబ్ శెట్టి నటించి, డైరెక్ట్ చేసిన కాంతర దక్షిణ కర్ణాటక ప్రాంతంలో జరిగే కథ. కోల భూత అనే జానపద కళని అద్భుతంగా చూపిన ఈ సినిమాకి చివరి 25 నిముషాలు ప్రాణం. ఆ 25 నిమిషాలే తెలుగునాట 25 కోట్ల కలెక్షన్లు సంపాదించిపెట్టాయి.

### లవ్ టుడే (డబ్)

నవంబర్ నెలలో పెద్దగా సినిమాలు ఆడవు అని అంటారు. కానీ, ఈసారి నవంబర్‌లో సమంత నటించిన యశోదతో పాటు లవ్ టుడే అనే డబ్బింగ్ చిత్రం ఆ స్టేట్‌మెంట్‌ని తప్పు అని నిరూపించాయి. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన రాబడితో పోల్చితే లవ్ టుడే సూపర్ హిట్. ఈ సినిమాలో కూడా హీరో, దర్శకుడు ఒకరే. అతనే ప్రదీప్ రంగనాథన్. అచ్చంగా ధనుష్‌ని తలపించే ఈ కుర్ర హీరో అద్భుతమైన పాయింట్‌ని పట్టుకున్నాడు. ఆద్యంతం వినోదాత్మకంగా చెప్పాడు. అందుకే, ఈ సినిమా దాదాపు 12 కోట్ల గ్రాస్‌ని పొందింది తెలుగునాట.

### హిట్ 2

అడవి శేష్ సినిమా మినిమమ్ గ్యారెంటీ హిట్ అనే ముద్ర పడింది. 2022లో రెండు విజయాలు అందుకున్న ఏకైక హీరో కూడా అడివి శేష్. ప్రథమార్థంలో మేజర్, ఏడాది చివర్లో హిట్ 2. దర్శకుడు శైలేష్ కొలన్ తీసిన ఈ థ్రిల్లర్ అమెరికాలో కూడా మిలియన్ డాలర్లు సాధించింది. మొత్తంమీద చూస్తే, ఈ సినిమా కూడా సూపర్ హిట్.

మరోవైపు యావరేజ్, సాధారణ హిట్ చిత్రాలుగా కూడా కొన్ని చిత్రాలు విజయాలను నమోదు చేసుకున్నాయి. మొదట కళ్లు చెదిరే ఓపెనింగ్స్ తెచ్చుకొని ఆ తర్వాత వసూళ్లు రాబట్టుకోలేకపోయిన భీమ్లా నాయక్ వంటి చిత్రాలను కూడా ఈ జాబితాలోనే జత చేస్తున్నాం.

## యావరేజ్ చిత్రాలు (విడుదల తేదీ క్రమంలో)

### రౌడీ బాయ్స్

ప్రముఖ నిర్మాత దిల్ రాజు సోదరుడి కొడుకు ఆశిష్ పరిచయమైన మొదటి చిత్రం. అనుపమ హీరోయిన్‌గా నటించింది. జనవరిలో విడుదలైన ఈ చిత్రం యూత్‌కి నచ్చింది. ఈ సినిమాని ఎవరికీ అమ్మలేదు. దిల్ రాజు స్వయంగా విడుదల చేశారు. సో వసూళ్ల పరంగా యావరేజ్.

### భీమ్లానాయక్

పవన్‌కళ్యాణ్ సినిమా అంటే మొదటిరోజు భూమి బద్దలు కావాల్సిందే. ఆ విధంగా ఉంటాయి ఓపెనింగ్స్. భీమ్లానాయక్ విషయంలో అదే జరిగింది. అయితే, ఎందుకనో ఈ సినిమా 5 రోజుల తర్వాత నిలబడలేదు. పవన్‌కళ్యాణ్‌కున్న క్రేజ్ కారణంగా నిర్మాతలు సినిమాని భారీ మొత్తానికి అమ్మారు. ఆ విధంగా ఈ సినిమాకి వచ్చిన 100 కోట్ల వసూళ్లు తక్కువే. సో... ఫైనల్‌గా ఇది కూడా యావరేజ్ మూవీగానే నిలిచింది.

### సర్కారువారి పాట

వేసవి సెలవుల్లో వచ్చిన సర్కారువారి పాట కూడా మొదటివారం తర్వాత నిలబడలేదు. ఓపెనింగ్స్ బాగానే రాబట్టుకునా చివరికి యావరేజ్ సినిమాగా నిలబడింది. గీత గోవిందం దర్శకుడు పరశురామ్ తీసిన ఈ సినిమా కథనం రక్తి కట్టలేదు. కీర్తి సురేష్, 'కళావతి' అనే సాంగ్ సినిమా ఓపెనింగ్స్‌కి కొంత

ఉపయోగపడ్డాయి.

**డాన్ (డబ్)**


తమిళ యువ హీరో శివ కార్తికేయన్ నటించిన డాన్ ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలై విజయం సాధించింది. శివ కార్తికేయన్ తెలుగు దర్శకుడు అనుదీప్ డైరెక్షన్‌లో నటించిన ప్రిన్స్ మాత్రం ఆడలేదు.

**ఎఫ్ 3**

వెంకటేష్, వరుణ్‌తేజ్, తమన్న, మెహ్రీన్‌లతో దర్శకుడు అనిల్ రావిపూడి తీసిన ఎఫ్ 2 ఒక సంచలన విజయం. వెంకటేష్ కెరియర్‌లోనే అతిపెద్ద హిట్ మూవీ అది. అలాంటి సినిమాకి సీక్వెల్‌గా విడుదలైన ఎఫ్ 3 భారీ అంచనాల మధ్య విడుదలై ఎలాంటి సంచలనాలను నమోదు చెయ్యలేదు. ఒక సాధారణ హిట్‌గానే నిలిచింది.

**ఒకే ఒక జీవితం**

శర్వానంద్ కెరియర్ మొత్తం పడిపోయింది. ఇక ఇప్పట్లో శర్వానంద్ ట్రాక్‌లో పడడం కష్టమే అనుకుంటున్న టైంలో ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలైంది... ఒకే ఒక జీవితం. ఈ సినిమా అనూహ్యంగా మౌత్ టాక్‌తో మంచి వసూళ్లు అందుకొని శర్వానంద్‌కి ఊపిరి పీల్చుకునేలా చేసింది.



**బ్రహ్మాస్త్ర (డబ్)**

తెలుగునాట అలియా భట్‌కి బాగా క్రేజ్ వచ్చింది. ఆర్ఆర్ఆర్ సక్సెస్‌తో ఆమె ఇక్కడ లోకల్ హీరోయిన్ అయిపోయింది. ఆమె భర్త రణబీర్‌తో కలిసి నటించిన ఈ సినిమా కోసం తెలుగునాట బాగా ప్రచారం చేసింది. పైగా రాజమౌళి ఈ సినిమాకి ప్రెజెంటర్‌గా ఉన్నారు. దాంతో, బ్రహ్మాస్త్ర భారీ ఓపెనింగ్స్ పొంది ఎబో యావరేజ్ చిత్రంగా నిలిచింది.

**సర్దార్ (డబ్)**

కార్తీ నటించిన 'సర్దార్' కథ, కథనాలు నచ్చాయి. అందుకే, దీపావళికి విడుదలైన ఈ సినిమా నిలబడింది.

**యశోద**

ఏ హీరో సాయం లేకుండా సోలో హీరోయిన్‌గా కూడా తన చిత్రాలకు ఓపెనింగ్స్ రాబట్టగలనని సమంత ఇంతకుముందే నిరూపించింది. ఓ బేబీ వంటి విజయాలు దక్కినవి ఆమె ఇమేజ్ వల్లే. అయితే, భర్త నాగచైతన్య నుంచి విడిపోవడం, అనారోగ్య సమస్యల కారణంగా ప్రచారం చేయకపోవడంతో యశోద సినిమాకి ఓపెనింగ్ వస్తుందా అన్న అనుమానాలు ఏర్పడ్డాయి. కానీ, తన పేరు చాలు జనం థియేటర్లకు వస్తారని ఈ సినిమా ఓపెనింగ్స్‌తో నిరూపించింది సమంత. యశోద పెట్టిన పెట్టుబడిని రాబట్టుకొంది. అలా ఓ మోస్తరు విజయం సాధించింది.

**మసూద**

హారర్ థ్రిల్లర్ గా విడుదలైన మాసూద ఇలాంటి సినిమాలు ఇష్టపడే ఒక సెక్షన్‌ని ఆకర్షించింది. ఇది కూడా పెట్టిన పెట్టుబడిని రాబట్టుకొంది.

**గాలోడు**

టీవీ తారలకు ఎంత క్రేజ్ ఉందో *గాలోడు*కి వచ్చిన వసూళ్లని బట్టి చెప్పొచ్చు. బుల్లితెరపై పాపులర్ అయిన సుడిగాలి సుధీర్ హీరోగా నటి[illegible] సినిమా హౌజ్ ఫుల్ ఓపెనింగ్స్ పొందింది

CURIE LEARNING
*learning with the leader ...*

# WE ARE LOOKING
## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

**OTHER LOCATIONS**

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| erman Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs**